epaper. aksharakalam. com




# అక్షరకలం
తెలుగు దినపత్రిక




సంపుటి : 17 సంచిక : 168 | 26-07-2025 శనివారం | ఎడిటర్ : పిట్టల రామకృష్ణ | నల్లగొండ | హైదరాబాద్ | వరంగల్ | మహబూబ్‌నగర్ | పేజీలు : 12 వెల : రూ.1.00



## తెలంగాణ కేబినెట్ వాయిదా

హైదరాబాద్ :

**తెలంగాణ కేబినెట్ ఈనెల 28కి వాయిదా పడింది. సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన శుక్రవారం నిర్వహించాల్సిన రాష్ట్ర మంత్రిమండలి సమావేశం వాయిదా పడింది.**

ఏఐసీసీ సమావేశం లో పాల్గొనడానికి గాను మంత్రులు పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ , వాకిటి శ్రీహరి ఢిల్లీకి వెళ్లారు. వీరితో పాటు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కూడా ఢిల్లీ పర్యటనలో ఉన్నారు. ఐదుగురు మంత్రులు ఢిల్లీలోనే ఉన్న కారణంగా కేబినెట్ సమావేశాన్ని వాయిదా వేయాలని నిర్ణయించారు. ఈ భేటీని ఈ నెల 28న మధ్యాహ్నం 2 గంటలకు నిర్వహిస్తామని వెల్లడించారు.

## డిజిటలైజేషన్‌లో ప్రపంచంలోనే అద్భుత ప్రగతి

- ఎస్తోనియాతో తెలంగాణ ప్రభుత్వ పరస్పర సహకారం..
- మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

2లో



ఇ-గవర్నెన్స్, హెల్త్ రికార్డుల డిజిటలైజేషన్‌లో ప్రపంచంలోనే అద్భుత ప్రగతి సాధించిన 'ఎస్తోనియా' సహకారం తీసుకుంటామని ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడించారు. ఈ రెండు రంగాల్లో ఎస్తోనియా దేశం అగ్రగామిగా ఎదగడం అబ్బురపరుస్తోందని ఆయన ప్రశంసించారు. శుక్రవారం ఎస్తోనియా రాయబారి మ్యారియే లూప్ ఆధ్వర్యంలో సచివాలయంలో తనను కలిసిన వాణిజ్య ప్రతినిధులతో ఆయన మాటాడారు. వీరిలో ఇన్ఫర్మేషన్, కమ్యూనికేషన్ టెక్నాలజి , కృత్రిమ మేధ , రోబోటిక్స్ , ఆరోగ్యరంగాల ప్రతినిధులున్నారు. తెలంగాణా రాష్ట్ర ప్రజల ఆరోగ్య రికార్డుల డిజిటలైజేషన్ లో ఇంకా ప్రథమ దశలోనే ఉందని, వంద శాతం ప్రగతి సాధించిన ఎస్తోనియా తమకు సాంకేతిక సహకారం అందించాలని శ్రీధర్ బాబు కోరారు.

## దక్షిణాసియాలో మరో యుద్ధం..

- థాయ్‌లాండ్, కంబోడియా మధ్య భీకర ఘర్షణ
- ఇరు దేశాల మధ్య ముదురుతున్న ఘర్షణలు
- పెరుగుతున్న నిరాశ్రయులు
- 800 కిలోమీటర్ల సరిహద్దుపై ఏళ్లుగా వివాదం

వివరాలు 2లో..



థాయ్‌లాండ్, కంబోడియా సైనికుల మధ్య సరిహద్దు వెంబడి శుక్రవారం తెల్లవారుజామున రెండో రోజు కూడా ఘర్షణలు తీవ్రమయ్యాయి. కంబోడియా సైన్యం ఆర్టిలరీ, రాకెట్లతో భారీ ఆయుధాలను ఉపయోగించినట్టు థాయ్‌లాండ్ సైన్యం పేర్కొంది. ఈ సరిహద్దు వివాదం కారణంగా ఇప్పటికే పెద్ద ఎత్తున ప్రజలు నిరాశ్రయు లయ్యారు. మరణాల సంఖ్య పెరుగుతోంది.థాయ్‌లాండ్ సైన్యం కథనం ప్రకారం.. కంబోడియా దళాలు ఫీల్డ్ ఆర్టిలరీ, బీఎం-21 రాకెట్ సిస్టంలను ఉపయోగించి బాంబు దాడులకు దిగాయి.

## రాజ్యసభ ఎంపీగా కమల్ హాసన్ ప్రమాణస్వీకారం

- తమిళంలో ప్రమాణం చేసిన కమల్ హాసన్
- జూన్‌లో డీఎంకే కూటమి మద్దతుతో రాజ్యసభ ఎంపీగా కమల్ ఏకగ్రీవంగా ఎన్నిక
- ఆయనతో పాటు విల్సన్, సల్మా, ఎస్.ఆర్. శివలింగం ఎంపీలుగా ప్రమాణం



వార్త 2లో

## ఐఏఎస్ శ్రీలక్ష్మి పిటిషన్ ను తోసిపుచ్చిన తెలంగాణ హైకోర్టు

ఓబుళాపురం అక్రమ మైనింగ్ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న ఐఏఎస్ అధికారి శ్రీలక్ష్మికి తెలంగాణ హైకోర్టులో చుక్కెదురైంది. ఈ కేసులో తనను నిర్దోషిగా ప్రకటించాలని శ్రీలక్ష్మి హైకోర్టులో రివిజన్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్ ను పరిశీలించిన హైకోర్టు.. పిటిషన్ ను కొట్టివేస్తూ తీర్పు వెలువరించింది. అక్రమ మైనింగ్ కేసులో



కోర్టు ఇప్పటికే శ్రీలక్ష్మిని నిందితురాలిగా తేల్చడం, తాజాగా రివిజన్ పిటిషన్ కొట్టివేయడంతో ఆమె పాత్రపై సీబీఐ విచారణ కొనసాగనుంది.

## ఏపీ, తెలంగాణ డీలిమిటేషన్ పిటిషన్‌ను కొట్టివేసిన సుప్రీంకోర్టు

రెండు తెలుగు రాష్ట్రాల్లో డీలిమిటేషన్‌పై పురుషోత్తం రెడ్డి దాఖలు చేసిన పిటిషన్ కొట్టివేత

ఏపీ పునర్వ్యవస్థీకరణ చట్టంలోని సెక్షన్ 26 ప్రకారం

వివరాలు 2లో



## కేంద్రం మౌనం.. ధన్‌ఖడ్‌కు విపక్షాల వీడ్కోలు విందు

- అనారోగ్య కారణాలతో ఇటీవల ఉప రాష్ట్రపతి పదవికి రాజీనామా చేసిన ధన్‌ఖడ్
- ఉప రాష్ట్రపతి ఎన్నికల కోసం
- ఎన్నికల సంఘం ఏర్పాట్లు
- విందుకు ధన్‌ఖడ్‌కు ఆహ్వానం పలికిన విపక్షాలు

హైదరాబాద్ : అక్షరకలం ప్రతినిధి

ఉపరాష్ట్రపతి పదవికి రాజీనామా చేసిన జగ్‌దీప్ ధన్‌ఖడ్‌కు ప్రతిపక్షాలు వీడ్కోలు విందు ఏర్పాట్లు చేసేందుకు సిద్ధమైనట్లు సమాచారం. అనారోగ్య కారణాల దృష్ట్యా ధన్‌ఖడ్ ఇటీవల రాజీనామా చేయగా, రాష్ట్రపతి ద్రౌపది ముర్ము దానిని ఆమోదించారు. అయితే, ఆయన రాజీనామాకు ఇతర కారణాలు కూడా ఉండొచ్చని ప్రతిపక్షాలు అనుమానిస్తున్నాయి. ఉపరాష్ట్రపతి ఎన్నికల నిర్వహ ణకు ఎన్నికల సంఘం ఏర్పాట్లు చేస్తోంది. ఇటీవల జరిగిన బీఏసీ సమావేశంలో ధన్‌ఖడ్‌కు వీడ్కోలు పలకాలని కాంగ్రెస్ నేత జైరామ్ రమేశ్ డిమాండ్ చేయగా, కేంద్రం ప్రభుత్వం స్పందించలేదని వార్తలు వచ్చాయి. ఈ నేపథ్యంలో ప్రతిపక్షాలు ఆయనకు వీడ్కోలు విందు ఏర్పాటు చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. ఈ కార్యక్రమానికి ఆయనను ఆహ్వానించినట్లు తెలుస్తోంది.



# డిజిటలైజేషన్‌లో ప్రపంచంలోనే అద్భుత ప్రగతి

## ఎస్తోనియాతో తెలంగాణ ప్రభుత్వ పరస్పర సహకారం..

### మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

హైదరాబాద్ : అక్షరకలం ప్రతినిధి

ఇ-గవర్నెన్స్, హెల్త్ రికార్డుల డిజిటలైజేషన్‌లో ప్రపంచంలోనే అద్భుత ప్రగతి సాధించిన 'ఎస్తోనియా' సహకారం తీసుకుంటామని ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడించారు. ఈ రెండు రంగాల్లో ఎస్తోనియా దేశం అగ్రగామిగా ఎదగడం అబ్బురపరుస్తోందని ఆయన ప్రశంసించారు. శుక్రవారం ఎస్తోనియా రాయబారి మ్యారియే లూప్ ఆధ్వర్యంలో సచివాలయంలో తనను కలిసిన వాణిజ్య ప్రతినిధులతో ఆయన మాట్లాడారు. వీరిలో ఇన్ఫర్మేషన్, కమ్యూనికేషన్ టెక్నాలజి , కృత్రిమ మేధ , రోబోటిక్స్ , ఆరోగ్యరంగాల ప్రతినిధులున్నారు. తెలంగాణా రాష్ట్ర ప్రజల ఆరోగ్య రికార్డుల డిజిటలైజేషన్ లో ఇంకా ప్రథమ దశలోనే ఉందని, వంద శాతం ప్రగతి సాధించిన ఎస్తోనియా తమకు సాంకేతిక సహకారం అందించాలని శ్రీధర్ బాబు కోరారు. వాణిజ్యం, ఏఐ సాంకేతికతలో కూడా కలిసి పనిచేయాలన్న ఆకాంక్షను ఆయన వెలిబుచ్చారు. ప్రజా సేవల విభాగాలను మరింత పారదర్శకంగా తీర్చిదిద్దేందుకు ఇ-గవర్నెన్స్ కీలకమని ఆయన తెలిపారు. 'ఇందులో ఎస్తోనియా తోడ్పాటును కోరుతున్నాం. సైబర్ సెక్యూరిటీలో కూడా పరస్పరం సహకరించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. డ్రోన్ టెక్నాలజీలో తెలంగాణాలో గణనీయ అభివృద్ధి సాధించిందన్నారు. ఇటీవల పాకిస్తాన్ తో జరిగిన యుద్ధంలో హైదరాబాద్ లో తయారైన డ్రోన్లు తమ శత్రుదేశానికి భారీ నష్టం కలిగించాయన్నారు. భవిష్యత్ యుద్ధాలు డ్రోన్లు, సైబర్ దాడులతోనే జరుగుతాయన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్, బ్రాండెడ్ మద్యం ఉత్పత్తిలో ముందున్నామన్నారు. ఈ రంగాల్లో కూడా కలిసి పనిచేసే విషయాన్ని పరిశీలించాలన్నారు. సెప్టెంబరులో తమ దేశం సందర్శించాలని ఎస్తోనియా రాయబారి మ్యారియే లూప్ చేసిన అభ్యర్థనకు శ్రీధర్ బాబు స్పందించారు. తమ ప్రభుత్వ అధికారుల బృందం వస్తుందని, విద్య, ఇ గవర్నెన్స్, ఏఐ, రోబోటిక్స్ లో పరస్పరం సహకరించుకునే విషయంపై చర్చిస్తారని తెలిపారు. ఈ సమావేశంలో ఐటీ, పరిశ్రమల శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ సంజయ్ కుమార్, ఎలక్ట్రానిక్ సర్వీసెస్ డెలివరీ (మీ సేవ) కార్పొరేషన్ కమిషనర్ రవికిరణ్, పరిశ్రమల శాఖ కమిషనర్ నిఖిల్ చక్రవర్తి, తదితరులు పాల్గొన్నారు.

# దక్షిణాసియాలో మరో యుద్ధం..

థాయ్‌లాండ్, కంబోడియా మధ్య భీకర ఘర్షణ

ఇరు దేశాల మధ్య ముదురుతున్న ఘర్షణలు

పెరుగుతున్న నిరాశ్రయులు

800 కిలోమీటర్ల సరిహద్దుపై ఏళ్లుగా వివాదం

హైదరాబాద్ : అక్షరకలం ప్రతినిధి

థాయ్‌లాండ్, కంబోడియా సైనికుల మధ్య సరిహద్దు వెంబడి శుక్రవారం తెల్లవారుజామున రెండో రోజు కూడా ఘర్షణలు తీవ్రమయ్యాయి. కంబోడియా సైన్యం ఆర్టిలరీ, రాకెట్లతో భారీ ఆయుధాలను ఉపయోగించినట్టు థాయ్‌లాండ్ సైన్యం పేర్కొంది. ఈ సరిహద్దు వివాదం కారణంగా ఇప్పటికే పెద్ద ఎత్తున ప్రజలు నిరాశ్రయులయ్యారు. మరణాల సంఖ్య పెరుగుతోంది.థాయ్‌లాండ్ సైన్యం కథనం ప్రకారం.. కంబోడియా దళాలు ఫీల్డ్ ఆర్టిలరీ, బీఎం-21 రాకెట్ సిస్టంలను ఉపయోగించి బాంబు దాడులకు దిగాయి. థాయ్ దళాలు యుద్ధ వ్యూహానికి అనుగుణంగా స్పందిం చాయి. గత దశాబ్దంలో జరిగిన అత్యంత తీవ్రమైన సరిహద్దు ఘర్షణల కారణంగా నాలుగు సరిహద్దు ప్రావిన్స్‌ల నుంచి 100, 000 మందికి పైగా ప్రజలను దాదాపు 300 తాత్కాలిక ఆశ్రయ కేంద్రాలకు తరలించారు. థాయ్ ఆరోగ్య మంత్రిత్వ శాఖ ప్రకారం ఈ ఘర్షణలలో మరణాల సంఖ్య 14కు చేరింది. వీరిలో 13 మంది పౌరులు, ఒక సైనికుడు ఉన్నారు. ఈ సంక్షోభంపై ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి నేడు అత్యవసర సమావేశాన్ని నిర్వహించనుంది. తక్షణమే కాల్పుల విరమణకు ప్రపంచ దేశాలు పిలుపునిచ్చాయి. థాయ్ భూభాగంపై కంబోడియా రాకెట్లు, ఆర్టిలరీని ప్రయోగిం చగా.. థాయ్‌లాండ్ ఎఫ్-16 ఫైటర్ జెట్లను ఉపయోగించి సరిహద్దు ఆవల సైనిక లక్ష్యాలపై దాడులకు దిగింది. ఐదుగురు థాయ్ సైనికులు ల్యాండ్‌మైన్ పేలుడులో గాయపడటంతో కంబోడియా రాయబారిని థాయ్‌లాండ్ బహిష్కరించింది.

# రాజ్యసభ ఎంపీగా కమల్ హాసన్ ప్రమాణస్వీకారం

తమిళంలో ప్రమాణం చేసిన కమల్ హాసన్

జూన్‌లో డీఎంకే కూటమి మద్దతుతో రాజ్యసభ ఎంపీగా కమల్ ఏకగ్రీవంగా ఎన్నిక

ఆయనతో పాటు విల్సన్, సల్మా, ఎస్.ఆర్. శివలింగం ఎంపీలుగా ప్రమాణం

హైదరాబాద్ : అక్షరకలం ప్రతినిధి

పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు వరుసగా ఐదోరోజు శుక్రవారం ప్రారంభమయ్యాయి. ఉదయం 11 గంటలకు ఉభయసభలు సమావేశమయ్యాయి. సభ ప్రారంభం కాగానే ప్రముఖ నటుడు, మక్కల్ నీది మయ్యం (ఎంఎన్‌ఎం) పార్టీ అధినేత కమల్ హాసన్ ఎంపీగా ప్రమాణస్వీకారం చేశారు. తమిళంలో ఆయన ప్రమాణం చేశారు.కాగా, జూన్‌లో డీఎంకే కూటమి మద్దతుతో కమల్ రాజ్యసభ ఎంపీగా ఏకగ్రీవంగా ఎన్నికైన విషయం తెలిసిందే. ఆయనతో పాటు డీఎంకే నుంచి పి. విల్సన్, సల్మా, ఎస్.ఆర్. శివలింగం కూడా ఎంపీలుగా ఎన్నికయ్యారు. వారు కూడా తాజాగా ప్రమాణస్వీకారం చేశారు. ఇక, 2018లో ఎంఎన్‌ఎం పార్టీని స్థాపించిన కమల్ హాసన్... 2021 తమిళనాడులో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఇండియా కూటమికి మద్దతు ప్రకటిస్తూ.. డీఎంకేకు తమ పార్టీ మద్దతును ప్రకటించారు. ఈ ఎన్నికల్లో కూటమి విజయం సాధించి అధికారంలోకి వచ్చింది. డీఎంకే పార్టీ తమిళనాడులో తమ పార్టీ జెండా ఎగురవేసింది. ప్రస్తుతం తమిళనాడు అసెంబ్లీలో డీఎంకేకు 134 మంది ఎమ్మెల్యేలు ఉన్నారు. దీంతో నాలుగు రాజ్యసభ స్థానాలనూ ఆ పార్టీనే దక్కించుకుంది. పొత్తులో భాగంగా 2025 రాజ్యసభ ఎన్నికల్లో ఎంఎన్‌ఎం పార్టీకి రాజ్యసభ స్థానం ఇచ్చేందుకు డీఎంకే నేతృత్వంలోని కూటమి అంగీకరించింది. ఈ నేపథ్యంలో కమల్ హాసన్ రాజ్యసభకు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

# వ్యవసాయం అతిపెద్ద ఉత్పాదక రంగం

## దానిని ప్రోత్సహిస్తే ఆర్థిక పురోగతి



న్యూఢిల్లీ

స్వవిప్లవానికి నాంది పలికేలా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలకు పూనుకోవాల్సిన అవసరం ఉంది. వ్యవసాయరంగ నిపుణులు ఇదే అభిప్రాయ పడుతున్నారు. నిరుద్యోగులు గ్రామాలకు తరలాలని, వారిని ఆదరించి వ్యవసాయం వైపు మళ్లించాలని అన్నారు. అలా చేయడం వల్ల వ్యవసాయంరంగం అతిపెద్ద ఉత్పాదక రంగంగా మారగలదని అన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు పెంచితే మంచిదని అంటున్నారు. బహుళజాతి కంపెనీలకూ ఎర్ర తివాచీలు పరుస్తున్న ప్రభుత్వాలు రైతులను అనుత్పాదక రంగాలుగా చూస్తున్న తీరు దారుణం కాక మరోటి కాదు. రైతులను ఓటు బ్యాంకుగా చూడకుండా మనకు పట్టెడు అన్నం పెట్టే తల్లిగా చూసుకోవాలి. ఇకపోతే విదేశాల నుంచి నూనెల దిగుమతి వేరుశనగ రైతులకు శరాఘాతంగా మారింది. పంటల విధానంలో శాస్త్రీయ దృక్పథం లోపించడం, సేంద్రియ ఎరువుల బదులు రసాయన ఎరువులు వాడడం వల్ల భూమి సారం తగ్గుతోంది. ఏ పంటపండించినా గిట్టుబాటు ధరలు లభించడం లేదు. రైతులని కాపాడుకుని, వ్యవసాయాన్ని పండగ చేస్తామంటున్న ప్రభుత్వాలు ఆ దిశగా అడుగులు వేయాలి. చిత్తశుద్ధితో పనిచేసే వ్యవస్థను రూపొందిం చాలి. ఈ ఆధునిక ఆర్థిక వ్యవస్థలో రైతుల సమస్యలు మరింత జఠిలం అవుతున్నాయే తప్ప పరిష్కారం కావడం లేదు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు స్పష్టమైన వ్యవసాయిక విధానం లేకపోవడం రైతుల పాలిట శాపంగా మారిపోయింది. ఫ్రీ మార్కెట్ అనేది ఒక అభూత కల్పన మాత్రమే అయ్యింది. దేశ ఆర్థిక వ్యవస్థ 8నుంచి 9శాతం వరకూ వృద్ధి జరుగుతున్న ప్పటికీ, వ్యవసాయ ఉత్పత్తులు పెరుగుతన్నా రైతుల ఆర్థిక వ్యవస్థ మాత్రం బాగుపడడం లేదు. ఇబ్బడిముబ్బడిగా ఆహారధాన్యాలను దిగుమతి చేసుకోవడం కూడా రైతులకు శాపంగా మారింది. కల్తీలు కూడా రైతును కాటేస్తున్నాయి. మన అసవరాలకు సరిపడా కందులు, మిరప, ఇతర పంటలను రైతులు చెమటోడ్చి పండించినా వాటిని కొనుగోలు చేయడం లేదు. ఇతర దేశాల నుంచి ఆహార ధాన్యాల దిగుబడి తక్షణం ఆగిపోవాలని అన్నారు. ఆర్థిక పునరుత్తేజానికి, వృద్ధిరేటును పెంచడానికి నవతరం సంస్కరణలు అవసరమని తెలిపారు. విద్యుత్తు, బ్యాంకింగేతర ఆర్థిక సంస్థ (ఎన్‌బీఎఫ్‌సీ)ల రంగాల సమస్యలు సత్వరం పరిష్కరించాల్సి ఉందని, ప్రైవేటు పెట్టుబడులు పెరిగేందుకు సరికొత్త సంస్కరణలు అవసరమని తెలిపారు. ప్రైవేటురంగ విశ్లేషకుల నుంచి వృద్ధిరేటు అంచనాలు వేర్వేరుగా ఉంటున్నాయని, వీటిల్లో చాలావరకు ప్రభుత్వ అంచనాల కంటే తక్కువగా ఉంటున్నాయని గుర్తు చేశారు. ఆర్థిక వ్యవస్థ మందగమనం తీవ్ర ఆందోళనకరమని, పరిష్కారానికి నూతన సంస్కరణలు అవసరమని నిపునుల హెచ్చరికలు పట్టించుకోవడం లేదు. విద్యుత్తు, ఎన్‌బీఎఫ్‌సీ రంగాల్లో సత్వరం సమస్యలు పరిష్కరించాలి. ప్రైవేటు రంగం నుంచి పెట్టుబడులు వచ్చేలా దీర్ఘకాలిక దృక్పథం కలిగిన సంస్కరణలూ కావాలి. ప్రోత్సాహకాలు, ఉద్దీపనలు తాత్కాలికంగా మాత్రమే ఉపకరిస్తాయి. ఇప్పుడు మెరుగైన విధానం కాదు, ప్రత్యేక విధానం కావాలి.

# ఏపీ, తెలంగాణ డీలిమిటేషన్ పిటిషన్‌ను కొట్టివేసిన సుప్రీంకోర్టు

రెండు తెలుగు రాష్ట్రాల్లో డీలిమిటేషన్‌పై పురుషోత్తం రెడ్డి దాఖలు చేసిన పిటిషన్ కొట్టివేత

ఏపీ పునర్‌వ్యవస్థీకరణ చట్టంలోని సెక్షన్ 26 ప్రకారం నియోజకవర్గాల పెంపు ప్రతిపాదనకు ఆదేశాలు ఇవ్వాలని

2022లో పిటిషన్ దాఖలు

ఈ పిటిషన్‌పై జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ కోటేశ్వర్ సింగ్‌తో కూడిన ధర్మాసనం విచారణ

2026లో మొదటి జనగణన లెక్కల తర్వాతే డీలిమిటేషన్ నిర్వహిస్తామని చట్టంలో స్పష్టంగా ఉందని వ్యాఖ్య

హైదరాబాద్ : అక్షరకలం ప్రతినిధి


ఏపీ, తెలంగాణ నియోజకవర్గాల పునర్విభజన అంశంపై సుప్రీం కోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. రెండు తెలుగు రాష్ట్రాల్లో నియో జకవర్గాల పునర్విభజనపై ప్రొఫెసర్ పురుషోత్తం రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌ను కొట్టివేస్తూ సర్వోన్నత న్యాయస్థానం తుది ఉత్తర్వులు జారీ చేసింది. ఏపీ పునర్వ్యవస్థీకరణ చట్టంలోని సెక్షన్ 26 ప్రకారం నియోజకవర్గాల పెంపు ప్రతిపాదనకు ఆదేశాలు ఇవ్వాలని ప్రొఫెసర్ పురుషోత్తం రెడ్డి 2022లో పిటిషన్ దాఖలు చేశారు. జమ్మూకశ్మీర్‌లో పునర్విభజన సమయంలో.. ఏపీ విభజన చట్టాన్ని పక్కన పెట్టేశారని పిటిషన్‌లో పేర్కొన్నారు. ఇది రాజ్యాంగ విరుద్ధమని చెప్పారు. ఈ పిటిషన్‌పై జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ కోటేశ్వర్ సింగ్‌తో కూడిన ధర్మాసనం ఈ రోజు విచారణ చేపట్టింది. రాజ్యాంగంలోని 170(3) అధికరణం ప్రకారం ఏపీ విభజన చట్టంలోని సెక్షన్ 26కు పరిమితి ఉందని ఈ సందర్భంగా ధర్మాసనం గుర్తు చేసింది. 2026లో మొదటి జనగణన లెక్కల తర్వాతే డీలిమిటేషన్ నిర్వహిస్తామని చట్టంలో స్పష్టంగా చెప్పారని పేర్కొంది. ఇలాంటి వ్యాజ్యాన్ని అనుమతించడం వల్ల మిగతా రాష్ట్రాల నుంచి కూడా నియోజకవర్గాల పునర్విభజనపై పిటిషన్లు వచ్చే అవకాశం ఉందని సుప్రీంకోర్టు ధర్మాసనం పేర్కొంది. కేంద్ర పాలిత ప్రాంతాలతో పోల్చినప్పుడు రాష్ట్రాలలో డీలిమిటేషన్‌కు సంబంధించిన నిబంధనలు భిన్నంగా ఉంటాయని న్యాయస్థానం వ్యాఖ్యానించింది. జమ్మూకశ్మీర్‌పై ప్రత్యేక దృష్టిసారించారన్న వాదనను కూడా ధర్మాసనం తిరస్కరించింది. జమ్మూకశ్మీర్ కోసం జారీ చేసిన నియోజకవర్గాల పునర్విభజన నోటిఫికేషన్ నుంచి మినహాయించడం.. ఏకపక్షం, వివక్షం కాదని చెబుతూ పిటిషన్‌ను సుప్రీంకోర్టు కొట్టివేసింది.

# శ్రావణమాసం ఆరంభం

## వ్రతాలు, నోములకు పెద్దపీట

తిరుమల

తెలుగు మాసాల్లో ఐదో మాసం శ్రావణ మాసం. శ్రావణ మాసం వర్ష ఋతువులో వస్తుంది.. కనుక విరివిగా వర్షాలు కురుస్తాయి. ఈ నెల హిందువుల లోగిళ్ళు ఆలయాలను తలపిస్తాయి. విష్ణువు, లక్ష్మీదేవులకు అత్యంత ఇష్టమైన మాసం శ్రావణ మాసం.. ఈ నెలలో మహిళలు వ్రతాలు, నోములు, పూజలను ఆచరిస్తారు. ఈ నెలలలో ఆచరించే పూజల వలన విశేష ఫలితాలు లభిస్తాయని పెద్దల చెబుతారు. పౌర్ణమి రోజున చంద్రుడు శ్రవణ నక్షత్రంలో ఉంటాడు.. కనుక ఈ మాసానికి శ్రావణ మాసం అని పేరు వచ్చింది. శ్రీ మహావిష్ణువు జన్మనక్షత్రం శ్రవణ నక్షత్రం.. ఈ నక్షత్రం పేరుతొ ఏర్పడిన శ్రావణమాసం అని.. ఈ మాసంలో చేసే పూజలు అత్యంత ఫలప్రదమని పురాణాల కథనం. లక్ష్మీ ప్రదమైన మాసం.. శ్రావణ మాసం ఈ ఏడాది జూలై 25 వ తేదీ శుక్రవారం నుంచి ప్రారంభం అయ్యింది. శ్రావణ మాసం వచ్చిందంటే చాలు మహిళలు ఆనందిస్తారు. తొలిరోజే శుక్రవారంతో ప్రారంభం కావడం విశేషం. ఇకపోతే శ్రావణం ప్రధానంగా వ్రతాలు, నోములకు ప్రసిద్ధి. మంగళవారం మంగళగౌరి వ్రతం.. ఈ మాసంలో మంగళవారం రోజున మంగళ గౌరీ వ్రతాన్ని ఆచరిస్తారు. పార్వతి దేవికి మరొక పేరు గౌరీ దేవిని పూజిస్తారు. ముఖ్యంగా కొత్తగా పెళ్ళయిన వధువులు.. తప్పనిసరిగా ఈ వ్రతాన్ని చేస్తారు. ఈ వ్రతాన్ని ఆచరించడం వల్ల మహిళలు నిండు ముత్తయిదువులుగా జీవిస్తారని ప్రతీతి. ఈ మాసంలో శ్రీ వరలక్ష్మి దేవిని పూజిస్తూ.. ప్రతి శుక్రవారం వరలక్ష్మి వ్రతాన్ని ఆచరిస్తారు. ముఖ్యంగా పూర్ణిమ ముందు వచ్చే శుక్రవారం రోజున మహిళలు వరలక్ష్మివ్రతాన్ని ఆచరిస్తారు. ఈ రోజున వరలక్ష్మీ దేవతను పూజిస్తే అష్టలక్ష్మి పూజలకు సమానమని నమ్మకం. అంతేకాదు ఈరోజున లక్ష్మీదేవిని పూజిస్తే అష్టయిశ్వర్యాలైన సంపద, భూమి, శిక్షణ, ప్రేమ, కీర్తి, శాంతి, సంతోషం, శక్తి వంటివి లభిస్తాయని ప్రగాఢ విశ్వాసం. లక్ష్మీదేవి అనుగ్రహంతో కుటుంబం సుఖ సంతోషాలతో నెలకొంటుందని విశ్వాసం. దీపావళి తర్వాత జరుపుకొనే నాగులచవితి లాగ.. కొన్ని ప్రాంతాల్లో నాగుల పంచమిని జరుపుకుంటారు. ఈ రోజున నాగులకు పూజలను నిర్వహిస్తారు. పుట్ట వద్దకు వెళ్ళి పాలు పోసి, నాగ దేవతను పూజిస్తారు. ఉపవాసం ఉంటారు. శ్రావణశుద్ధ ఏకాదశిని పుత్రదా ఏకాదశి లేదా లలిత ఏకాదశి అంటారు. సంతానం లేనివారు వ్రతాన్ని ఆచరించడం శుభఫలితాను ఇస్తుంది. అంతేకాదు ఈరోజున గొడుగు దానమిస్తే విశేష ఫలితాన్ని పొందవచ్చని పురాణాలు పేర్కొన్నాయి. శ్రావణ రాఖీపూర్ణిమ లేదా జంధ్యాల పౌర్ణమి రోజు తన సోదరిని మేలు కోరుతూ సోదరి.. సోదరుని చేతికి రాఖీ కట్టే పండుగే ఈ రాఖీ పూర్ణిమ. అన్నదమ్ములకు రాఖీ కట్టి, నుదుట బొట్టు పెట్టి అనంతరం మిఠాయిలను తినిపిస్తారు. సోదరుడు సోదరిని ఆశీర్వదించి కానుకలివ్వడం ఆనవాయితీ. దీనినే జంధ్యాల పౌర్ణమి అని కూడా అంటారు. యజ్ఞోపవీతాన్ని విసర్జించి కొత్తది ధరించడం ఆచారం. అందుకనే ఈ పౌర్ణమిని జంధ్యాల పూర్ణిమ అని కూడా అంటారు. శ్రావణ పున్నమి రోజున శ్రీమహావిష్ణువు వేదాలను రక్షించడం కోసం హయగ్రీవ రూపం ధరించినట్లు పురాణాలు పేర్కొన్నాయి. అందుకనే ఈరోజున కొన్ని ప్రాంతాల వారు హయగ్రీవ జయంతిగా జరుపుకుంటారు. అయన అనుగ్రహం కోసం పూజలు నిర్వహించి.. శనగలు, ఉలవలతో గుగ్గిళ్ళు చేసి నైవేద్యంగా సమర్పిస్తారు. తుంగభద్రానది తీరంలో మంత్రాలయంలో కొలువైన శ్రీ గురు రాఘవేంద్రస్వామి జయంతి వేడుకలను శ్రావణ కృష్ణ విదియరోజున ఘనంగా నిర్వహిస్తారు. దుష్టశిక్షణ.. శిష్టరక్షణ కోసం శ్రీ మహావిష్ణువు ఎత్తిన ఎనిమిదో అవతారమే శ్రీకృష్ణ అవతారం. శ్రీకృష్ణపరమాత్మ జన్మించిన రోజు శ్రీకృష్ణాష్టమి. ఈరోజుని కృష్ణాష్టమి గా దేశ వ్యాప్తంగా ఘనంగా జరుపుకుంటారు. ఈరోజు ఉట్టికొట్టడం ఆచారం. ఈ మాసంలో బహుళ పక్షంలో వచ్చే ఏకాదశిని కామిక ఏకాదశి అని అంటారు. ఈరోజున నవనీతాన్ని (వెన్న) దానం చేయడం వలన ఆర్థిక ఇబ్బందులు తొలగుతాయని నమ్మకం. శ్రావణ మాసములో కృష్ణపక్ష అమావాస్యని పొలాల అమావాస్యగా పిలుస్తారు. సంతానం కోసం ఈరోజున మహిళలు ప్రత్యేక పూజను నిర్వహిస్తారు. ఈరోజున అమ్మవారిని పూజిస్తే.. పిల్లలు కలుగుతారని నమ్మకం.



# శ్రాణమాసం ఆరంభం

## శుభకార్యాలకు మంచి రోజులు

**విశాఖపట్టణం,**

గురువారంతో ఆషాఢ మాసం వెళ్లిపోయింది. మహిళలు ఎంతో పవిత్రంగా భావించే శ్రావణమాసం శుక్రవారం నుండి ప్రారంభం అయ్యింది. ఈ సంవత్సరంలో మాసం తొలిరోజునే శుక్రవారం కావడంతో ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు ఇక శుక్రవారం నుంచి కొనసాగే శ్రావణంలో ఎన్నో పర్వదినాలు పలకరించనున్నాయి. నాగుల చవితి, మంగళగౌరీ వ్రతం, వరలక్ష్మి వ్రతం, రాఖీ పౌర్ణమి రానున్నాయి. పౌర్ణమి నుంచి రాఘవేంద్రస్వామి ఆరాధనోత్సవాలు జరుగనున్నాయి. కృష్ణాష్టమి పర్వదినాలు రానున్నాయి. ఈ మాసమంతా వైష్ణవాలయాల్లో ఆధ్యాత్మిక శోభ వెల్లివిరుస్తుందనడంలో సందేహం లేదు. పూలమార్కెట్లకు శ్రావణ శోభ వచ్చింది. ఆనందపురం మండలంలోని వేములవలస రోజువారీ పూలమార్కెట్‌కు శ్రావణ శోభ సంతరించుకుంది. శుక్రవారం నుంచి శ్రావణమాసం ప్రారంభం కావడంతో మార్కెట్‌కు కొనుగోలుదారుల తాకిడి అధికమైంది. వరలక్ష్మి వ్రతానికి సంబంధించిన పూజా సామాగ్రిని కొనుగోలు చేయడానికి నగరం నుంచి మహిళలు అధికసంఖ్యలో వస్తున్నారు. దీంతో మార్కెట్‌లో అమ్మకాలు జోరుగా ఊపందుకున్నాయి. ఆషాఢమాస ప్రభావంతో ఇప్పటివరకు బోసి పోయిన మార్కెట్ శ్రావణమాస రాకతో వ్యాపారస్తుల్లో నూతనోత్సాహం సంతరించుకుంది. ఇక్కడి ఆలయాల్లో కూడా అమ్మవారికి ప్రత్యేక పూజలకు ఏర్పాట్లు చేస్తున్నారు.

# జగదీప్ ధన్‌ఖడ్‌కు టైప్ 8 బంగళా

## మాజీలకు ఇక్కడే వసతి

**న్యూఢిల్లీ,**

ఉపరాష్ట్రపతి పదవి నుంచి తప్పుకున్న జగదీప్ ధన్‌ఖడ్‌కు కేంద్ర ప్రభుత్వం టైప్ 8 ప్రభుత్వ నివాస బంగళాను కేటాయించింది. ల్యూటియన్స్ ఢిల్లీ ప్రాంతంలో ఉండే -టైప్-8 భవనాలు మాజీ ప్రధాని, మాజీ రాష్ట్రపతుల కోసం ఉద్దేశించినవి. ఇప్పుడు ధన్‌ఖడ్‌కు కూడా ఇక్కడే కేటాయించారు. అత్యున్నత స్థాయి ప్రభుత్వ నివాస బంగళాలను -టైప్ 8గా వర్గీకరించారు. హోం మంత్రి అమిత్ షా, రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌లకు ఈ కేటగిరీ భవనాలనే కేటాయించారు. మాజీ రాష్ట్రపతి, మాజీ ప్రధానులకు కూడా ఇవే భవనాలను ఇస్తారు. మాజీ రాష్ట్రపతులు ఈ భవనాల్లో తాము జీవించినంతకాలం ఉండేందుకు అనుమతి ఉంది. ఈ మేరకు ప్రెసిడెంట్ (ఫెసిలిటీ-స్) రూల్స్-1962లో ప్రత్యేక నిబంధనలను చేర్చారు. పదవి నుంచి దిగిపోయిన వెంటనే మాజీ రాష్ట్రపతికి ఈ భవనాన్ని కేటాయిస్తారు. రాష్ట్రపతి పదవికి ఉన్న ప్రాముఖ్యత, హోదా, భద్రతావసరాల రీత్యా మాజీ రాష్ట్రపతులకు ఈ బంగళాల్లో జీవితకాలం పాటు- ఉండేందుకు అనుమతినిచ్చారు. ఇక ప్రభుత్వ కార్యనిర్వాహక వ్యవస్థకు అధినేత అయిన ప్రధానికి కూడా రిటైర్మెంట్ తరువాత -టైప్ 8 భవనాన్ని కేటాయిస్తారు. స్పెషల్ ప్రొటెక్షన్ గ్రూప్ కమాండోలతో జెడ్ ప్లస్ సెక్యూరిటీ కల్పిస్తారు. మాజీ ప్రధానికి కూడా తన జీవితకాలమంతా -టైప్ 8 భవనంలో నివసించేందుకు అనుమతి ఉంది. అయితే, మాజీ ఉపరాష్ట్రపతులకు శాశ్వత ప్రాతిపదికన ప్రభుత్వ నివాస భవనాలు కేటాయించే నిబంధనలు ఏవీ ప్రస్తుతం లేవు. కానీ, జెడ్ ప్లస్ సెక్యూరిటీ కల్పించినప్పుడు, కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక అనుమతి ఇచ్చినప్పుడు మాజీ ఉపరాష్ట్రపతులకు టైప్-8 భవనం కేటాయించే అవకాశం ఉంది. ఈ భవనాన్ని ప్రభుత్వ సూచనల మేరకు ఖాళీ చేయకపోతే మార్కెట్ రేటు ప్రకారం అద్దె చెల్లించాల్సి ఉంటుంది.

# తెలంగాణ కేబినేట్ భేటీ వాయిదా

## 28న జరపాలని సీఎం నిర్ణయం

**హైదరాబాద్,**

తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గ సమావేశం వాయిదా పడింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన ఈ నెల 25వ తేదీ శుక్రవారం జరగాల్సిన కేబినెట్ భేటీ వాయిదా పడింది. ఐదుగురు మంత్రులు ఢిల్లీలో ఉండటంతో తాత్కాలికంగా నిలిపివేశారు. తాజా నిర్ణయం ప్రకారం, మంత్రివర్గ సమావేశాన్ని ఈ నెల 28వ తేదీన మధ్యాహ్నం 2 గంటలకు నిర్వహించాలని నిర్ణయించినట్లు- తెలుస్తోంది. మంత్రులు.. పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, వాకిటి శ్రీహరి.. ఢిల్లీలో జరుగుతున్న ఏఐసీసీ సమావేశంలో పాల్గొనేందుకు వెళ్లినట్లు- సమాచారం. ఈ సమావేశానికి సంబంధించి వారు కాంగ్రెస్ హైకమాండ్ సూచన మేరకు ఢిల్లీకి వెళ్లారు. ఇతర ఇద్దరు కీలక మంత్రులు.. డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కూడా ప్రస్తుతం ఢిల్లీలోనే ఉన్నారు. దీంతో శుక్రవారం సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన శుక్రవారం నిర్వహించాల్సిన రాష్ట్ర మంత్రిమండలి సమావేశం వాయిదా పడింది. దుగురు మంత్రులు దిల్లీలోనే ఉండటంతో క్యాబినెట్ సమావేశం వాయిదా వేయాలని సీఎం నిర్ణయించారు. ఈనెల 28న మధ్యాహ్నం 2 గంటలకు క్యాబినెట్ భేటీ- నిర్వహించాలని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు.

# చిత్తశుద్ధి ఉంటే బిసి బిల్లు ఆయోదింపచేయండి

## బిజెపి నేతలకు విప్

## ఆది శ్రీనివాస్ సవాల్

**హైదరాబాద్,**

భాజపా అగ్రకుల పార్టీ అని, బీసీ బిల్లుకు ఆమోదం తెలపకుండా ఆ పార్టీ నేతలు అనవసరమైన మాటలు మాట్లాడుతున్నారని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆక్షేపించారు. బిసిలపై చిత్తశుద్ధి ఉంటే వెంటనే బిల్లును ఆమోదించేలా ఒత్తిడి తేవాలన్నారు. బిల్లును ఆమోదించాలని కేంద్రం, భాజపా అధిష్ఠానాన్ని ఎంపీ రఘునందన్‌రావు ఎందుకు ఒత్తిడి చేయడం లేదని ప్రశ్నించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు కావొద్దని ఆయన కోరుకుంటున్నారని మండిపడ్డారు. మా పీసీసీ అధ్యక్షుడు బీసీ బిడ్డ. మరి మీ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఎవరు? బీసీలకు పార్టీ అధ్యక్ష పదవి ఇవ్వాలని మీ అధిష్ఠానాన్ని ఎందుకు డిమాండ్ చేయట్లేదు? మేం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లకు కట్టుబడి ఉన్నాం. భవిష్యత్తులో అన్ని అవకాశాలు కల్పించి తీరుతాం. బీసీ బిడ్డ కాకపోయినా మా సీఎం రేవంత్‌రెడ్డి బీసీ బిల్లు తీసుకొచ్చారు. కాంగ్రెస్‌కు రఘునందన్‌రావు పాఠాలు అవసరం లేదు. సామాజిక న్యాయం అంటేనే కాంగ్రెస్. మీ వల్ల కాకపోతే రాహుల్ గాంధీ ప్రధాని అయ్యాక బిల్లును ఆమోదించుకుంటాం అని ఆది శ్రీనివాస్ అన్నారు.

# రాజధాని అమరావతిపై దుష్ప్రచారాలు

## పనిగట్టుకుని చేసేవాటిని నమ్మకండి

## అమరావతి నిర్మాణాలు పరిశీలించిన మంత్రి నారాయణ

**అమరావతి,**



రాజధాని నిర్మాణంపై కొంతమంది పనిగట్టుకుని చేసే దుష్ప్రచారాలు నమ్మవద్దని మంత్రి నారాయణ అన్నారు...ప్రజలకు,అమరావతి రైతులకు ఇచ్చిన మాట ప్రకారం మూడేళ్లలో ఖచ్చితంగా నూటికి నూరు శాతం రాజధాని పనులు పూర్తిచేసి తీరుతామన్నారు.అమరావతిలో జరుగుతున్న ప్రభుత్వ భవనాల నిర్మాణ పనులను పరిశీలించారు మంత్రి...సీఆర్డీఏ ఇంజినీర్లతో కలిసి నేలపాడులోని నాన్ గెజిటెడ్ అధికారులు,గెజిటెడ్ అధికారులు టైప్ -1,-టైప్ -2,గ్రూప్ -డి ఉద్యోగుల క్వార్టర్లను పరిశీలించారు... అక్కడ పనులు జరుగుతున్న వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆ తర్వాత నేలపాడులో మీడియాతో మంత్రిమాట్లాడారు. గత ప్రభుత్వం అమరావతిపై కక్షతో ప్రజల సొమ్మును దుర్వినియోగం చేసింది...ఆర్థిక వ్యవస్థను సర్వనాశనం చేసింది...అమరావతి విషయంలో తీసుకున్న నిర్ణయాలతో వాటిని సరిదిద్దేందుకు ఏడాది పట్టింది...పాత -టె-ండర్లు రద్దు చేయలేదు.కాంట్రాక్టర్లకు డబ్బులు చెల్లించలేదు...న్యాయపరమైన సమస్యలు రాకుండా ఉండేందుకు కమిటీ-లు వేసి అన్నీ పరిష్కరించాల్సి వచ్చింది..ఆ తర్వాత గతంలో మధ్యలో నిలిచిపోయిన నిర్మాణాల పటిష్టత విషయంలో ఐఐటీ- చెన్నై,ఐఐటీ-హైదరాబాద్ నిపుణులతో కమిటీ-లు వేసాం...ఎట్టకేలకు అన్ని నివేదికల ఆధారంగా తిరిగి కొత్తగా టెండర్లు పిలిచి పనులు ప్రారంభించాం...ప్రస్తుతం అమరావతిలో సుమారు పదివేల మంది కార్మికులు పనిచేస్తున్నారు...అవసరమైన యంత్రాలు కూడా ఇప్పటికే పనుల్లో ఉన్నాయి...నాన్ - గెజిటెడ్ ఆఫీసర్స్ కోసం మొత్తం 21 టవర్లలో 1995 ఫ్లాట్లు-నిర్మిస్తున్నాం...వీటిలో 9 టవర్ల నిర్మాణం పూర్తయింది...మిగతా టవర్ల నిర్మాణం డిసెంబర్ నెలాఖరుకు పూర్తవుతుంది...ఇక గెజిటెడ్ ఆఫీసర్ల కోసం మొత్తం 14 టవర్లలో 1140 ఫ్లాట్లు-నిర్మిస్తున్నాం... వీటిలో 11 టవర్ల నిర్మాణం పూర్తయింది...మరో 5 టవర్ల నిర్మాణం వేగంగా జరుగుతుంది...భవనాల నిర్మాణాలతో పాటు-రోడ్లు,తాగునీరు,డ్రైనేజి నిర్మాణాలు కూడా సమాంతరంగా జరుగుతున్నాయి..మొత్తం 4000 ఫ్లాట్ల నిర్మాణంతో ఒక టౌన్ షిప్ తయారుకానుంది..కేవలం భవనాల నిర్మాణం మాత్రమే కాకుండా ఇక్కడ నివాసం ఉండే వారికోసం అవసరమైన అన్ని వసతులు కల్పిస్తున్నాం...ఎస్ ఆర్ ఎం,విట్ యూనివర్శిటీలు అమరావతిలో మెడికల్ కాలేజీలు నెలకొల్పుతున్నాయి...ముందుగా ఈ రెండు యూనివర్శిటీ-లు 50 చొప్పున పడకలతో రెండు హాస్పిటల్స్ వచ్చే మార్చి నాటికి అందుబాటు-లోకి తీసుకురానున్నాయి...అలాగే ఈ రెండు యూనివర్శిటీ-లు రెండు సీబీఎస్ఈ స్కూల్స్ వచ్చే విద్యాసంవత్సరం నాటికి ఏర్పాటు-చేయనున్నాయి...ఇలా అమరావతి నిర్మాణం అన్ని వసతులతో పూర్తిచేస్తున్నామన్నారు మంత్రి నారాయణ. రాజధానికి భూములిచ్చిన రైతులకు తిరిగిచ్చిన ప్లాట్లలో అభివృద్ధి పనులు త్వరలో ప్రారంభిస్తామని మంత్రి నారాయణ తెలిపారు...వర్షాల వల్ల కొంచెం ఇబ్బంది ఉందని....ఆయా పనులకు ఇప్పటికే టెండర్లు కూడా పూర్తి చేసామని అన్నారు...360 కిమీ మేర ట్రంక్ రోడ్లు,1500 కిలోమీటర్ల మేర లేఅవుట్ రోడ్లకు -టె-ండర్లు పూర్తయ్యాయి...కొండవీటి వాగు, పాలవాగు, గ్రావిటీ- కెనాల్ పనులు వేగంగా జరుగుతున్నాయని మంత్రి నారాయణ అన్నారు. గత ప్రభుత్వానికి ఒక నగరం నిర్మాణం ఎలా చేయాలో అవగాహన లేదు...2014-19 మధ్య సింగపూర్ ప్రభుత్వంతో ఒప్పందం చేసుకున్నాం..ఆ దేశ ప్రధాని,ఇతర అధికారులతో చర్చించి కమిటీ-లు వేసి అమరావతి అభివృద్ధి కోసం ముందుకెళ్లాం...రాజధానిలో 1450 ఎకరాలు భూమిని స్విస్ ఛాలెంజ్ విధానంలో 42:58 నిష్పత్తిలో కేటాయించాం..దీనివల్ల అమరావతికి పెద్ద కంపెనీలు,బ్యాంకులు వస్తే పెద్ద ఎత్తున ఉద్యోగాలు వచ్చేవి.అయితే గత వైసీపీ ప్రభుత్వం సింగపూర్ అధికారులపై కేసులు పెట్టారు...అక్కడికి వెళ్లి మరీ వారిని వేధించారు...దీంతో సింగపూర్ ప్రభుత్వానికి ఏపీ సర్కార్ కు మధ్య సంబంధాలు దెబ్బతిన్నాయి... సింగపూర్ పర్యటనలో ఏపీ ప్రభుత్వంపై ఉన్న ముద్ర పోగొట్టు-కునేలా సీఎం చంద్రబాబు ఆధ్వర్యంలో సమావేశాలు జరుగుతాయి...

# సోనియా లేఖ ఆస్కార్ లాంటిదని అనడం దారుణం

## తెలంగాణ ఆత్మగౌరవం రేవంత్ తాకట్టు

## మండిపడ్డ బిఆర్ఎస్ ఎమ్మెల్యే వివేకానంద

**హైదరాబాద్,**



బీసీ రిజర్వేషన్ల అంశం, సోనియా లేఖపై సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై బీఆర్ఎస్ నాయకులు తీవ్రంగా మండిపడ్డారు. తెలంగాణ భవన్‌లో ఎమ్మెల్యే పట్నం వివేకానంద, బీఆర్ఎస్ నేత క్యామ్ మల్లేశ్ బుధవారం నిర్వహించిన మీడియా సమావేశంలో రేవంత్ వ్యాఖ్యలను ఘాటుగా తప్పుబట్టారు. ఎమ్మెల్యే వివేకానంద మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి సోనియా గాంధీ రాసిన లేఖను తనకు ఆస్కార్ లాంటిదని రేవంత్ ప్రజలను తప్పు దోవ పట్టిస్తున్నారన్నారు. అందులో ఆమె కేవలం పవర్ పాయింట్ సమావేశానికి తాను హాజరు కాలేనన్న అంశాన్ని మాత్రమే ప్రస్తావించిందని పేర్కొన్నారు. సీఎం రేవంత్ గాంధీ కుటుంబానికి చిరునవ్వులు పండించే ప్రయత్నంలో ప్రజల ఆత్మగౌరవాన్ని తాకట్టు పెట్టారని ధ్వజమెత్తారు. బీసీ డిక్లరేషన్‌లో ఇచ్చిన హామీలు అమలు చేయకుండా కొత్త డ్రామాకు తెరలేపారని విమర్శించారు. సీఎం రేవంత్ అసత్యాలతో బీసీలకు 42 రిజర్వేషన్లు సాధ్యం కాదని తెలిసి కూడా ప్రజలను మభ్యపెడుతున్నారు. ఆయన నటనకు ఆస్కార్ అవార్డు ఇవ్వాల్సిందే, లేకపోతే భాస్కర్ అవార్డు అయినా ఇవ్వొచ్చు అన్నారు. ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్‌ను కించపరిచేలా చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నామని ఆయన అన్నారు. సీఎం రేవంత్ లాగా బ్యాగులు మోసి రాజకీయాల్లో పైకి రాలేదని, ప్రజాసేవతోనే మేము రాజకీయాల్లోకి వచ్చాం అని అన్నారు. ఇక బీఆర్ఎస్ నేత క్యామ్ మల్లేశ్ మాట్లాడుతూ.. రేవంత్ రెడ్డి అబద్ధాల ద్వారా అధికారంలోకి వచ్చారు. అటువంటి వారికి ఆస్కార్ అవార్డు ఇవ్వాలన్నారు. సీఎం రేవంత్ వ్యాఖ్యలు బీసీలను, సామాజిక గౌరవాన్ని అవమానించ డమేనని వ్యాఖ్యానించారు. సీఎం రేవంత్ రెడ్డి, చేపలు పట్టేవారిని మంత్రి చేశాను, బట్టలు ఉతికేవారిని ఎమ్మెల్యే చేశానన్న వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. కేటీ-ఆర్ వ్యక్తిత్వంపై కాంగ్రెస్ నాయకులు దూషణలు చేస్తున్నారని మల్లేశ్ మండిపడ్డారు. కేటీ-ఆర్ హీరోయిన్లకు ఫోన్ చేస్తుంటే, మీరు డోర్ దగ్గర కావలిచేస్తున్నారా..? అంటూ కౌంటర్ వేశారు. అలాగే పార్టీ మారిన నేతలపై కూడా మల్లేశ్ తీవ్రంగా స్పందిస్తూ.. అలాంటి పిచ్చికుక్కలను తొండలెక్కించి కొట్టాలి.. రేవంత్ కూడా భవిష్యత్తులో వారిపై వాత పెడతాడన్నారు.

# బిసి రిజర్వేషన్లు తప్పుల తడక

## కేవలం ముస్లింలకు మాత్రమే లబ్ది

## ఎంఐఎంకు లబ్ది చేకూరేలా రిజర్వేషన్లు

## బిసిని ప్రధానిని చేసిన ఘనత బిజెపిది

## మీడియా సమావేశంలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

హైదరాబాద్,

రాష్ట్ర ప్రభుత్వం తీసుకొస్తున్న రిజర్వేషన్లతో నిజమైన బిసిలు నష్టపోతారని బిజెపి కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. బిసిలకు రిజర్వేషన్ పేరుతో ముస్లింలకు రిజర్వేషన్ కల్పిస్తున్నారని అన్నారు. నాంపల్లిలో పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ..10 శాతం ఈబిసి రిజర్వేషన్లను ముస్లింలు కూడా పొందుతున్నారని తెలియజేశారు. 42 శాతం రిజర్వేషన్లతో బిసిలకు న్యాయం జరగదని చెప్పారు. బిసి రిజర్వేషన్ వల్ల ఎంఐఎం పార్టీకే లబ్ధి చేకూరుతుందని అన్నారు. బిసిని ముఖ్యమంత్రి చేసిన చరిత్ర కాంగ్రెస్ కు ఉందా అని ప్రశ్నించారు. బిసిని ప్రధానిని చేసిన ఘనత బిజెపిదే అని కొనియాడారు. రాజకీయ లబ్ధి కోసమే బిసి రిజర్వేషన్ అంశాన్ని రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎత్తుకుందని విమర్శించారు. ప్రజలు తిరస్కరిస్తున్నా కాంగ్రెస్ కు బుద్ధి రాలేదని మండిపడ్డారు. అధికారంలో ఉన్న 3 రాష్ట్రాల్లో కాంగ్రెస్ ఓడిపోతుందని, నరేంద్ర మోడీ కులాన్ని కాంగ్రెస్ ప్రభుత్వమే బిసి జాబితాలో చేర్చిందని చెప్పారు. పెంచిన బిసి రిజర్వేషన్లతోనే ఎన్నికలు జరగాలని కోరుకుంటున్నాం అని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. ఇకపోతే హైదరాబాద్ మెట్రో ఫేస్- 2 గురించి తెలంగాణ ముఖ్యమంత్రి పచ్చి అబద్ధాలు చెబుతున్నారు అని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఆరోపించారు. ఈ మధ్యనే డిపీఆర్ కేంద్రానికి వచ్చింది.. మెట్రోపై అవగాహన లేకుండా రాష్ట్ర ప్రభుత్వం మాట్లాడుతుంది.. మెట్రో గురించి కాంగ్రెస్ సర్కార్ ఇంకా సమాచారం ఇవ్వాల్సి ఉంది.. సీఎంకి మెట్రో గురించి అవగాహన లేదు.. మెట్రో లైన్ల నిర్వాహణ ఎవరు చేస్తారు.. నష్టాలు ఎవరు భరిస్తారు.. గతంలో ఇచ్చిన సంస్థకు రెండో దశ నిర్మాణ నిర్వాహణ ఇస్తారా.. కొత్త సంస్థ వస్తే వాటితో సమన్వయం ఒప్పందం అంశాలు కేంద్రానికి తెలియజేయాల్సి ఉంటు-ందన్నారు. మెట్రో విషయంలో కేంద్రం రాష్ట్రానికి సహకారంతో పాటు- నిధులను ఇస్తుంది.. మెట్రో విషయంలో కేంద్ర- రాష్ట్ర అధికారులతో సమావేశం ఏర్పాటు-కు మోడీ సర్కార్ సిద్ధంగా ఉంది అని కిషన్ రెడ్డి వెల్లడించారు. ఇక, నేను రాష్ట్ర అంశాలను అనేక సార్లు కేంద్రమంత్రుల దృష్టికి తీసుకెళ్లాను అని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. ముఖ్యమంత్రి వేసే పనికిరాని ప్రశ్నలకు నేను సమాధానం చెప్పాను అని తేల్చి చెప్పారు. కేసీఆర్ ను కాపాడాలని రాహుల్ గాంధీ చూస్తున్నారు.. కాంగ్రెస్-బీఆర్ఎస్ పార్టీల మధ్య అవగాహన కుదిరింది.. ఇక, బండి సంజయ్- ఈటల రాజేందర్ విషయంలో బీజేపీ అధిష్టానం నిర్ణయం తీసుకుంటుందని కిషన్ రెడ్డి తెలిపారు.

అక్షరకలం
తెలుగు దినపత్రిక


సంపాదకీయం...

# చెల్లదని తెలిసీ.. సర్వే చేయించి..

## చట్టబద్ధత లేకుండా దేశానికి ఆదర్శమా?

**ఏకసభ్య బూసాని కమిషన్ కొద్ది రోజుల్లోనే ప్రభుత్వానికి నివేదిక సమర్పించింది. ఈ నివేదికలను అసెంబ్లీ, మండలిలో సమర్పించలేదు. ఈ నివేదికల ఆధారంగా ప్రభుత్వం విద్య, ఉద్యోగ, రాజకీయ (స్థానిక సంస్థలు) రంగాల్లో 42 శాతం రిజర్వేషన్ల అమలుకు బిల్-3, బిల్-4లను రూపొందించింది. వీటికి 31-సీ కింద రాజ్యాంగ రక్షణ కోరింది. కానీ, సమగ్ర ఆధారాలతో కూడిన నివేదికలను చట్టసభల్లో టేబుల్ చేసి చర్చించలేదు. అలాగే 31-బీ కింద 9వ షెడ్యూల్‌లో చేర్చాలని ఎలాంటి ఏకగ్రీవ తీర్మానాలు ఆమోదించలేదు, కేంద్ర ప్రభుత్వాన్ని కోరలేదు. సామాజిక న్యాయానికి తగిన పద్ధతులు అవసరం. న్యాయనిపుణులు, సామాజికవేత్తలు ప్రభుత్వ నిర్వాకంపై ఎప్పటికప్పుడు ప్రశ్నిస్తూనే ఉన్నారు. 42 శాతం రిజర్వేషన్ల అవసరాన్ని నిరూపించే రుజువులు, అందుకు డేటా, కమిషన్ న్యాయబద్ధత, అసెంబ్లీ, మండలిలో నివేదికలను సమర్పించకపోవడంపై నిలదీస్తూనే ఉన్నారు. గతంలో బీహార్ ఇదే మార్గాన్ని అనుసరించింది.**



ఆ రాష్ట్రం చేసిన రిజర్వేషన్ల చట్టాన్ని పాట్నా హైకోర్టు కొట్టివేసింది. తెలంగాణ %బాజుజుజ్రూజ% సర్వే వలె బీహార్‌లో జీఏడీ ద్వారా సామాజిక గణాంక సర్వే నిర్వహించారు. ఆ సర్వే ఆధారంగా అక్కడి ప్రభుత్వం రిజర్వేషన్లను పెంచింది. అయితే, దీన్ని పాట్నా హైకోర్టు రద్దు చేసింది. దాని నుంచి తెలంగాణ ప్రభుత్వం ఎలాంటి పాఠాలు నేర్వలేదు. స్వతంత్ర కమిషన్‌ను నియమించకుండా, ప్రణాళిక శాఖ ద్వారానే సర్వే చేయించింది. చెల్లుబాటు కాదని తెలిసినా సర్వే చేయించింది.50 శాతానికి మించి రిజర్వేషన్లను అమలు చేయాలంటే అసాధారణ పరిస్థితులు, సమగ్ర విశ్లేషణ అవసరం. కుల గణాంకాల ఆధారంగా రిజర్వేషన్లు పెంచడం రాజ్యాంగ విరుద్ధం. బీహార్ సర్కార్ సమగ్ర డేటా లేకుండానే ఆ నిర్ణయం తీసుకుందని పాట్నా హైకోర్టు అభిప్రాయపడింది. ఈ తీర్పు అనంతరం బీహార్ ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించినా ఫలితం లేకుండా పోయింది. ఈ తీర్పు స్పష్టమైన సందేశం ఏమిటంటే.. రిజర్వేషన్ల విషయంలో న్యాయపరమైన ప్రామాణికతను, రాజ్యాంగ బద్ధతను తప్పకుండా పాటించాల్సిందే. కేవలం రాజకీయ లక్ష్యాల కోసం రిజర్వేషన్ల చట్టాలను తీసుకురావడం రాజ్యాంగ విరుద్ధం. భారత సుప్రీంకోర్టు అంటే, సామాజిక, విద్యారంగాల్లో వెనుకబాటుని గుర్తించాలంటే అది ఎప్పుడూ శాస్త్రీయంగా, సమగ్రంగా, ప్రజలతో సంప్రదింపులతో కూడిన అధ్యయనంతోనే ఉండాలి. ఈ నియమాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పక్కనబెట్టి, కేవలం ప్రభుత్వ ఆదేశాలతో ఏర్పడిన చట్టబద్ధత లేని ఏకసభ్య కమిషన్ల నివేదికల ఆధారంగా ముందుకెళ్లడం రాజ్యాంగబద్ధతకు విరుద్ధం. ఇదిలా ఉండగా్,దీనికి అనుగుణంగా, బీహార్ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన సామాజిక ఆర్థిక సర్వే ఆధారంగా 65 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు చేసిన ప్రయత్నాన్ని హైకోర్టు కొట్టివేసింది. అదే లాజిక్, అదే రాజ్యాంగం తెలంగాణకూ వర్తించాలి. తెలంగాణ ప్రభుత్వం కూడా చట్టబద్ధమైన కమిషన్ లేకుండా, న్యాయపరంగా సమర్థవంతంగా వ్యవహరించకపోవడం వల్ల తీసుకున్న చర్యలు భవిష్యత్తులో న్యాయస్థానాల్లో నిలబెట్టుకోలేనివిగా మారే ప్రమాదం ఉంది.గతంలో కేసీఆర్ ప్రభుత్వం స్పష్టమైన పద్ధతులను అవలంబించింది. కానీ, నేడు అన్ని పద్ధతులకు తిలోదకాలిచ్చారు. 2015 మార్చి 3న తెలంగాణ ప్రభుత్వం రిటైర్డ్ ఐఏఎస్ అధికారి జి.సుధీర్ నేతత్వంలో ఒక కమిషన్‌ను నియమించింది. కమిషన్ సమగ్రంగా అధ్యయనం చేసి 2016 డిసెంబరులో నివేదికను సమర్పించింది. ఆ నివేదికను ప్రభుత్వం బీసీ కమిషన్ పరిశీలన నిమిత్తం పంపింది.బీసీ కమిషన్ ఇచ్చిన సూచనల ఆధారంగా ప్రభుత్వం రాజ్యాంగపరమైన, చట్టబద్ధమైన ప్రక్రియలో బిల్లులను శాసనసభ, శాసనమండలిలో ప్రవేశపెట్టి, ఆమోదించుకొని రాష్ట్రపతికి పంపింది. ఈ ప్రక్రియ వ్యవస్థాపిత నిబద్ధతకు ప్రతీకగా నిలిచింది. అయితే ఆ బిల్లులు ఇప్పటికీ రాష్ట్రపతి ఆమోదం కోసం పెండింగ్‌లో ఉన్నట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ఈ నేపథ్యంలో 2025 మార్చి 17న బీసీ బిల్లులు ప్రవేశపెట్టిన రోజే రాష్ట్రపతి సమీక్షలో ఉన్న ఆ బిల్లులను కేసీఆర్‌పై ఉన్న అక్కసుతో ప్రస్తుత ప్రభుత్వం వెనక్కి తీసుకోవడాన్ని గమనించాలి.

# సెప్టెంబర్‌లో ఆసియా కప్!

## దుబాయ్‌లో నిర్వహించేందుకు ప్లాన్

క్రికెట్ ఫ్యాన్స్?కు గుడ్?న్యూస్. 2025 ఆసియా కప్?పై ఓ స్పష్టత వచ్చినట్లు తెలుస్తోంది. ఈ టోర్నీ నిర్వహణపై కొంత కాలంగా గందరగోళం నెలకొనగా గురువారం సస్పెన్స్? వీడింది. తాజాగా జరిగిన ఆసియా క్రికెట్ కౌన్సిల్ సమావేశం జరిగింది. ఈ మీటింగ్?లో బీసీసీఐ పెద్దలు ఆన్?లైన్?లో పాల్గొన్నారు. అయితే వచ్చే ఏడాది టీ20 వరల్డ్?కప్?ను దృష్టిలో ఉంచుకొని ఈ టోర్నీని నిర్వహించాలని డిసైడ్ అయినట్లు తెలుస్తోంది.ఈ టోర్నీకి సంబంధించిన ఆతిథ్య హక్కులు బీసీసీఐ వద్దే ఉన్నాయి. అయినప్పటికీ పలు కారణాల వల్ల తటస్థంగా దుబాయ్? వేదికగా సెప్టెంబర్?లో ఈ టోర్నీని నిర్వహించనున్నట్లు తెలుస్తోంది. త్వరలోనే దీనిపై




అధికారికంగా ప్రకటన వచ్చే ఛాన్స్ ఉన్నట్లు బీసీసీఐ సెక్రటరీ దేవజిత్ సైకియా వెల్లడించారు.ఇటీవల పాకిస్థాన్?తో ఉద్రిక్తతల కారణంగా ఈ టోర్నీపై సందిగ్ధం నెలకొంది. అసలు టోర్నీ ఉంటుందా? అనే రేంజ్?లో కాంట్రవర్సీ అయ్యింది. దాదాపు భారత్ ఈ టోర్నీలో పాల్గొనదని వార్తలు వచ్చాయి. పాకిస్థాన్?తో ఏ టోర్నీలోనైనా అసలు మ్యాచ్ ఆడడం అసాధ్యం అని ప్రచారం సాగింది. అయితే అవన్నీ అవాస్తవమని బీసీసీఐ మెంబర్ ఈ ప్రచారాన్ని కొట్టి పడేశారు.తాజాగా ఆసియా కప్?పై క్లారిటీ వచ్చేసింది. ఈసారి టోర్నీ టీ20 ఫార్మాట్లో జరగనుంది. అంతేకాకుండా ఈ టోర్నీ భారత్- పాకిస్థాన్ మధ్య కూడా మ్యాచ్ ఉండనున్నట్లు ఆసియా క్రికెట్ కౌన్సిల్ మెంబర్ ఒకరు చెప్పారు. దీంతో క్రికెట్ ఫ్యాన్స్?లో జోష్ వచ్చేసింది. సెప్టెంబర్ రెండో వారంలో ఈ టోర్నీ ప్రారంభం కానున్నట్లు ప్రచారం సాగుతోంది. అయితే త్వరలోనే ఈ టోర్నీ తేదీలను అధికారికంగా ప్రకటించే ఛాన్స్ ఉంది. కాగా, భారత్ డిఫెండింగ్




ఛాంపియన్ హోదాలో బరిలోగి దిగనుంది. ఈ సారి టోర్నీ టీ20 ఫార్మాట్లో జరగనుంది. భారత్ డిఫెండింగ్ ఛాంపియన్ హోదాలో బరిలోగి దిగనుంది. %రూజజ% షెడ్యూల్ ప్రకారం ఈ టోర్నీలో భారత్?, పాకిస్థాన్, శ్రీలంక, బంగ్లాదేశ్, ఆఫ్ఘనిస్థాన్, %ఖూజు%, హాంకాంగ్, ఒమన్ జట్లు పాల్గొంటాయి. 8 జట్లను రెండు గ్రూపులుగా విభజించి మ్యాచ్?లు నిర్వహించే ఛాన్స్ ఉంది.భారీ ఆదాయం తెచ్చే మ్యాచ్‌లు : భారత్- పాకిస్థాన్ మ్యాచ్‌లు ప్రపంచ క్రికెట్‌లో అత్యధిక ఆదాయాన్ని ఇచ్చే పోటీలు. %×జజ,ూజజ% లాంటి గవర్నింగ్ బాడీలకు ఈ మ్యాచ్‌లు చాలా కీలకం. భారత్‌కు ఆర్థికంగా పెద్దగా ప్రభావం లేకపోయినా, ఇతర బోర్డులకు మాత్రం ఇవి ప్రధాన ఆదాయ వనరులు. అందుకే గ్లోబల్ ఈవెంట్లలో భారత్- పాక్ పోటీలు నిర్వహించడానికే బోర్డులు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తాయి.



# చరిత్ర సృష్టించిన 19 ఏళ్ల దివ్య దేశ్‌ముఖ్



భారత యువ చెస్ క్రీడాకారిణి దివ్య దేశ్‌ముఖ్ ఫిడే మహిళల ప్రపంచ కప్ ఫైనల్‌కు చేరుకుని చరిత్ర సృష్టించింది. ఆమె సెమీఫైనల్ మ్యాచ్‌లో మాజీ ప్రపంచ ఛాంపియన్ తాన్ ఝోంగీని 1.5-0.5 తేడాతో ఓడించింది. ఈ టోర్నమెంట్ చరిత్రలో ఫైనల్‌కు చేరిన మొదటి భారతీయ మహిళగా దివ్య దేశ్‌ముఖ్ చరిత్ర సృష్టించింది. ఈ విజయంతో ఆమె తన మొదటి గ్రాండ్ మాస్టర్ నార్మ్‌ను కూడా సాధించింది. 19 ఏళ్ల దివ్య తెల్లపావులతో అద్భుతమైన ప్రదర్శన కనబరిచింది. దీంతో పాటు ఆమె 2026 మహిళల క్యాండిడేట్స్ చెస్ టోర్నమెంట్‌లో తన



స్థానాన్ని ఖాయం చేసుకుంది. ప్రపంచ నంబర్ 18 అయిన దివ్య మొదటి సెమీఫైనల్‌లో నల్లపావులతో ఆడి డ్రా చేసుకుంది. రెండో గేమ్‌లో ఆమెకు తెల్లపావులతో ఆడటం ప్రయోజనకరంగా మారింది. ఆమె మిడ్ గేమ్‌లో తాన్ ఝోంగీ చేసిన తప్పులను సొమ్ముగా మార్చుకుంది. దివ్య తన నైపుణ్యాన్ని విజయంగా మార్చుకుంది. ఈ గెలుపు భారత మహిళా చెస్‌కు గొప్ప విజయం.ఇదిలా ఉండగా.. గ్రాండ్ మాస్టర్ కోనేరు హంపి రెండో సెమీఫైనల్ చైనాకు చెందిన లీ టింగీతో డ్రా అయింది. ఇప్పుడు ఆమె టై-బ్రేక్ ఆడవలసి ఉంటుంది. హంపికి తెల్లపావులు ఉన్నప్పటికీ, ఆమె లీ టింగ్జీ బలమైన రక్షణను ఛేదించలేకపోయింది. ఇప్పుడు ఈ ఇద్దరు క్రీడాకారిణులు గురువారం రాపిడ్, బ్లిట్జ్ టై-బ్రేక్ గేమ్స్ ఆడతారు. దీని ద్వారా ఫైనల్‌లో రెండో స్థానం ఎవరికి లభిస్తుందో తెలుస్తుంది.ఈ టోర్నమెంట్ సెమీఫైనల్స్‌లో ఇద్దరు భారతీయ క్రీడాకారిణులు ఉన్నారు. దివ్య దేశ్‌ముఖ్ ఫైనల్‌కు చేరుకునే క్రమంలో అనేక గొప్ప క్రీడాకారిణులు ఓడించింది. దివ్య నిర్భయంగా, దూకుడుగా చెస్ ఆడింది. తాన్ ఝోంగీ తన బలమైన ఆటతీరుకు ప్రసిద్ధి చెందింది. దివ్య ఆమెను ఓడించి మహిళా చెస్‌లో తాను ఒక కొత్త స్టార్ అని నిరూపించుకుంది.



అక్షరకలం
తెలుగు దినపత్రిక

# స్పోర్ట్స్



# పంత్‌కు 6 వారాల రెస్ట్..

## పంత్ స్థానంలో ఇషాన్?కు చోటు!



ఇంగ్లాండ్‌తో టెస్ట్ సిరీస్ ఆడుతున్న భారత్‌ను గాయాల బెడద వెంటాడుతోంది. ఇప్పటికే ఆల్‌రౌండర్ నితీశ్‌కుమార్‌రెడ్డి గాయం కారణంగా సిరీస్ మొత్తానికి దూరంకాగా పంత్ కూడా అదే జాబితాలో చేరాడు. ఇంగ్లాండ్‌తో జరుగుతున్న నాలుగో టెస్ట్ తొలిరోజు వోక్స్ వేసిన ఫుల్ లెంగ్త్ బంతిని రివర్స్ స్వీప్ ఆడేందుకు విఫలయత్నం చేసి పంత్ గాయపడ్డాడు. బ్యాట్‌కు తగిలిన తర్వాత బంతి కుడి పాదానికి బలంగా తాకడంతో గాయమైంది. పాదం బాగా వాయడంతోపాటు రక్తస్రావం కూడా జరిగింది. దీంతో పంత్ రిటైర్డ్ హర్ట్‌గా వెనుదిరిగాడు. నడవలేని పరిస్థితుల్లో గోల్ఫ్‌కార్ట్‌లో పెవిలియన్‌కు తరలించారు. పంత్ 6 వారాలపాటు విశ్రాంతి తీసుకోవాలని వైద్యులు సూచించినట్లు బీసీసీఐ వర్గాలు తెలిపాయి. ఈ టెస్టు సిరీస్‌లో పంత్ స్థానాన్ని ఇషాన్ కిషన్‌తో భర్తీ చేసే అవకాశం ఉన్నట్లు పేర్కొన్నాయి.బంతి పంత్? కాలుకు బలంగా తాకడంతో కాలు వాపు రావడంతోపాటు రక్త స్రావం కూడా జరిగింది. వెంటనే ఫిజియోలు మైదానంలోకి వచ్చి పంత్ గాయాన్ని పరిశీలించారు. తీవ్రత పెద్దది కావడంతో అతడిని గోల్ఫ్ కార్ట్?లో పెవిలియన్?కు తరలించారు. దీంతో పంత్ ఇన్నింగ్స్ మధ్యలోనే రిటైర్ హర్ట్?గా వెనుదిరగాల్సి వచ్చింది. పంత్ క్రీజును వీడిన సమయంలో 48 బంతుల్లో 37 పరుగులు చేశాడు.పంత్ గాయం టీమ్‌ఇండియాకు పెద్ద ఎదురు దెబ్బగా మారనుంది. అతడు బ్యాటింగ్?కు రాకపోతే భారత్ తొలి ఇన్నింగ్స్?లో 9 వికెట్లతోనే ఆడాల్సి ఉంది. ఇది జట్టుపై తీవ్ర ప్రభావం చూపుతుంది. ఈ నేపథ్యంలో బీసీసీఐ కీలక వ్యాఖ్యలు చేసింది. జట్టుకు అవసరమైతే పంత్ బ్యాటింగ్?కు దిగుతాడని బీసీసీఐ తాజాగా పేర్కొంది. ఇక బ్యాటింగ్ తర్వాత పంత్ డగౌట్?కే పరిమితం అవుతాడు. అతడి స్థానంలో ధ్రువ్ జురెల్ వికెట్ కీపింగ్ కొనసాగిస్తాడు.ఈ మ్యాచ్?లో పంత్?కు తాను రివర్స్ స్వీప్ షాట్ ప్రయత్నించినప్పుడే గాయపడ్డాడు. దీనిపై ఆస్ట్రేలియా మాజీ క్రికెటర్ రికీ పాంటింగ్ స్పందించాడు. అతడికి సీరియస్ ఇంజ్యూరీ కాకుంటే బాగుండు అని కోరాడు. కాలు క్రాక్ రావడం లేదా విరగడం వంటిది జరగకూడదని ఆశించాడు. అదే క్రమంలో పంత్ ఈ విధంగా ఇంకెప్పుడు రివర్స్ స్వీప్ ఆడవద్దని అన్నాడు. ఒకవేళ పంత్ దూరమైతే భారత్?కు పెద్ద దెబ్బ పడినట్లే అని పాంటింగ్ పేర్కొన్నాడు.



# అరంగేట్రం కోసం అభిమన్యు ఈశ్వరన్ ఎదురుచూపులు

భారత క్రికెట్‌లో ప్రతిభకు కొదవ లేదు. ప్రతి సంవత్సరం, దేశంలోని ప్రతి మూల నుంచి వర్ధమాన తారలు రంజీ ట్రోఫీ, దులీప్ ట్రోఫీ, ఇరానీ కప్, ఇండియా ఏ వంటి వేదికలపై తమను తాము నిరూపించుకుంటున్నారు. కానీ, జాతీయ జట్టులో స్థానం సంపాదించే విషయానికి వస్తే,



చాలా మంది ఆటగాళ్ల కృషి, సెలెక్టర్ల టేబుల్‌కు చేరే సమయానికి వృథా అవుతుంది. దీని కారణంగా, వారు జట్టులో తమ స్థానం కోసం చాలా కాలం వేచి ఉండాల్సి వస్తుంది.కానీ ఈలోగా, జట్టులో భాగమైన తర్వాత కూడా భారత్ తరపున ఆడలేకపోతున్న కొంతమంది ఆటగాళ్ళు ఉన్నారు. ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్ చాలా కాలంగా విస్మరిస్తున్న టీం ఇండియా క్రికెటర్ గురించి ఇప్పుడు తెలుసుకుందాం.. 37 సెంచరీలు, 12000 కంటే ఎక్కువ పరుగులు చేసినప్పటికీ, అతను ఇంకా అరంగేట్రం చేయలేకపోతున్నాడు. భారత క్రికెట్ కారిడార్లలో ప్రతిభ పుష్కలంగా ఉంది. దేశీయ క్రికెట్‌లో, బౌలర్లు, బ్యాటర్లు అద్భుతంగా రాణిస్తున్నారు. సెలెక్టర్ల దృష్టిని అలాగే ప్రేక్షకుల దృష్టిని ఆకర్షిస్తున్నారు. కానీ, ఈ ఆటగాళ్లలో కొంతమంది మాత్రమే టీమ్ ఇండియాలో చోటు సంపాదించడంలో విజయం సాధిస్తున్నారు.కానీ ఈలోగా, జట్టులోకి వచ్చినప్పటికీ, అరంగేట్రం చేసే అవకాశం లభించని చాలా మంది ఆటగాళ్ళు కూడా వెలుగులోకి వస్తున్నారు. స్టార్ బ్యాట్స్‌మన్ అభిమన్యు ఈశ్వరన్ విషయంలో కూడా ఇప్పుడు ఇలాంటిదే జరుగుతోంది. 29 ఏళ్ల ఈ ఆటగాడు ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లో బాగా రాణించడం ద్వారా తన బ్యాటింగ్ నైపుణ్యాన్ని నిరూపించుకున్నాడు. అయినప్పటికీ, అతను ఇంకా టీం ఇండియా తరపున అరంగేట్రం చేయలేదు.2013లో తన క్రికెట్ కెరీర్‌ను ప్రారంభించిన అభిమన్యు ఈశ్వరన్‌కు టీమ్ ఇండియాలో చాలాసార్లు అవకాశం లభించింది. కానీ, ప్రతిసారీ అతను ప్లేయింగ్ ఎలెవెన్‌లో చోటు దక్కించుకోలేకపోయాడు. ప్రస్తుతం, అతను ఐదు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్ కోసం భారత జట్టుతో ఇంగ్లాండ్ పర్యటనలో ఉన్నాడు. అక్కడ అతను బెంచ్‌లోనే కనినపిస్తున్నాడు. దీని కారణంగా, ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్, జట్టు మేనేజ్‌మెంట్ నిర్ణయాలపై అనేక ప్రశ్నలు తలెత్తుతున్నాయి.అభిమన్యు ఈశ్వరన్ బెంగాల్ తరపున 103 ఫస్ట్ క్లాస్ మ్యాచ్‌లు ఆడి 177 ఇన్నింగ్స్‌ల్లో 48.70 సగటుతో 7841 పరుగులు చేశాడు. ఇందులో 27 సెంచరీలు ఉన్నాయి. 89 లిస్ట్ ఏ మ్యాచ్‌ల్లో, అతను 9 సెంచరీలతో 3857 పరుగులు చేశాడు. 34 టి20 మ్యాచ్‌ల్లో 976 పరుగులు చేశాడు. ఈ విధంగా, అతను తన దేశీయ క్రికెట్ కెరీర్‌లో 12000 కంటే ఎక్కువ పరుగులు పూర్తి చేశాడు.అభిమన్యు ఈశ్వరన్ వయసు ప్రస్తుతం 29 సంవత్సరాలు, అంటే అతని టెస్ట్ కెరీర్‌కు ఇంకా 4-5 సంవత్సరాలు మిగిలి ఉన్నాయని గమనించాలి. యశస్వి జైస్వాల్, శుభ్‌మాన్ గిల్, సాయి సుదర్శన్ వంటి యువ బ్యాటర్లు దూకుడు శైలితో సెలెక్టర్లను ఆకట్టుకున్నారు.

ఇది కాకుండా, కేఎల్ రాహుల్, రిషబ్ పంత్ వంటి అనుభవజ్ఞులైన బ్యాటర్లు కూడా జట్టులో ఉన్నారు. ఈ ఆటగాళ్ల ఉనికి అభిమన్యు ఈశ్వరన్ జట్టులో చోటు సంపాదించడం అంత సులభం కావడం లేదు. ఇటువంటి పరిస్థితిలో, అతను అరంగేట్రం చేయకుండానే రిటైర్మెంట్ ప్రకటించాల్సి రావొచ్చు.



# రిషభ్ పంత్ ఫైటింగ్ ఫిఫ్టీ..

## టీమిండియాకు భారీ స్కోర్!

ఇంగ్లండ్‌తో నాలుగో టెస్ట్‌ను ఆత్మవిశ్వాసంతో ప్రారంభించిన టీమిండియా తొలి ఇన్నింగ్స్‌లో భారీ స్కోర్ నమోదు చేసింది. 264/4 ఓవర్‌నైట్ స్కోర్‌తో రెండో రోజు ఆటను ప్రారంభించిన టీమిండియా ఓవర్లలో 358 పరుగులకు ఆలౌటైంది. రిషభ్ పంత్(75 బంతుల్లో 3 ఫోర్లు, 2 సిక్స్‌లతో 54), యశస్వి జైస్వాల్(107 బంతుల్లో 10 ఫోర్లు, సిక్స్‌తో 58), సాయి సుదర్శన్(151 బంతుల్లో 7 ఫోర్లతో 61) హాఫ్ సెంచరీలతో రాణించారు. కేఎల్ రాహుల్(98 బంతుల్లో 4 ఫోర్లతో 46) పర్వాలేదనిపించాడు. ఇంగ్లండ్ బౌలర్లలో బెన్ స్టోక్స్ ఐదు వికెట్లు తీయగా.. జోఫ్రా ఆర్చర్ మూడు వికెట్లు పడగొట్టాడు. క్రిస్ వోక్స్, లియామ్ డాసన్ చెరో వికెట్ తీసారు. తొలి రోజు ఆటలో తీవ్రంగా గాయపడి రిటైర్డ్ హర్ట్‌గా వెనుదిరిగిన రిషభ్ పంత్.. గాయంతోనే రెండో రోజు బ్యాటింగ్ చేశాడు. జట్టు కోసం ఒంటి కాలితో బ్యాటింగ్ చేసి హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. సుందర్‌తో కలిసి ఏడో వికెట్‌కు 23 పరుగులు.. బుమ్రాతో కలిసి 12 పరుగులు



జోడించాడు. నొప్పితోనే విలువైన 35 పరుగులు జట్టుకు అందించాడు. దాంతో భారత్ 350 ప్లస్ మార్క్ అందుకోగలిగింది. రెండో రోజు ఆట ఆరంభంలోనే టీమిండియాకు ఆదిలో గట్టి షాక్ తగిలింది. ఓవర్‌నైట్ బ్యాటర్ రవీంద్ర జడేజా(20) ఒకే ఒక్క పరుగు చేసి ఆర్చర్ బౌలింగ్‌లో క్యాచ్ ఔట్‌గా వెనుదిరిగాడు. క్రీజులోకి వచ్చిన వాషింగ్టన్ సుందర్‌తో కలిసి శార్దూల్ ఠాకూర్ బ్యాటింగ్ కొనసాగించాడు. ఈ ఇద్దరూ ఆచితూచి ఆడారు. 6వ వికెట్‌కు 48 పరుగులు జోడించిన అనంతరం శార్దూల్ ఠాకూర్(41) స్టోక్స్ పెవిలియన్ చేర్చాడు. దాంతో రిషభ్ పంత్ బ్యాటింగ్‌కు రావాల్సి వచ్చింది. మరో వికెట్ పడకుండా పంత్, సుందర్ జాగ్రత్తగా ఆడి తొలి సెషన్‌ను ముగించారు. దాంతో భారత్ 321/6 స్కోర్‌తో లంచ్ బ్రేక్‌కు వెళ్లింది. రెండో



సెషన్‌లోనూ పంత్, సుందర్ ఆచితూచి ఆడే ప్రయత్నం చేశారు. అయితే ఈ జోడీని బెన్ స్టోక్స్ విడదీసాడు. వాషింగ్టన్ సుందర్(27)ను క్యాచ్ ఔట్‌గా పెవిలియన్ చేర్చాడు. ఆ వెంటనే అరంగేట్ర పేసర్ అన్షుల్ కంబోజ్(0) కీపర్ క్యాచ్‌గా వెనక్కి పంపాడు. దాంతో భారత్ ఒకే ఓవర్‌లో వరుసగా రెండు వికెట్లు కోల్పోయింది. రిషభ్ పంత్ మాత్రం ఆర్చర్ బౌలింగ్‌లో ఒంటి కాలితోనే భారీ సిక్సర్ బాదాడు. ఈ సిక్సర్‌తో భారత్ తరఫున టెస్ట్‌ల్లో అత్యధిక సిక్స్‌లు బాదిన వీరేంద్ర సెహ్వాగ్(90) రికార్డ్‌ను పంత్ సమం చేశాడు. అనంతరం స్టోక్స్ బౌలింగ్‌లో బౌండరీ బాదిన పంత్.. 70 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. జోఫ్రా ఆర్చర్ తన మరుసటి ఓవర్‌లోనే రిషభ్ పంత్‌ను స్టన్నింగ్ డెలివరీతో క్లీన్ బౌల్డ్ చేశాడు. ఔటై వెనుదిరిగిన రిషభ్ పంత్‌ను ఇంగ్లండ్ ఆటగాళ్లతో పాటు ప్రేక్షకులు అభినందించారు. అతని స్టాండింగ్ ఒవేషన్ ఇచ్చారు. ఆఖరి వికెట్‌గా బుమ్రా(4)ను ఆర్చర్ కీపర్ క్యాచ్‌గా పెవిలియన్ చేర్చాడు.

# లిక్కర్ స్కామ్ కేసులో కీలకమలుపు

### ఫోన్ ట్యాపింగ్ నిందితుడు శ్రవణ్‌రావు విచారణ

### తనకేమీ తెలియదని విచారణలె

### చెప్పిన శ్రవణ్ రావు

**విజయవాడ,**

లిక్కర్ స్కాం కేసులో నిందితులని తెలియదని సిట్ ముందు శ్రవణ్‌రావు స్టేట్‌మెంట్ ఇచ్చారు.లిక్కర్ స్కాం నిందితులకు శ్రవణ్‌రావు ఎందుకు ఆశ్రయం కల్పించారు. ఎవరి మెప్పుకోసం నిందితులకు ఆశ్రయం కల్పించారని సిట్ అధికారులు ప్రశ్నించారు. ఏపీ లిక్కర్ స్కామ్ కేసులో గురువారం విజయవాడలోని సిట్ ఆఫీస్‌కు తెలంగాణ ఫోన్ ట్యాపింగ్ కేసు నిందితుడు శ్రవణ్‌రావు విచారణకు హాజరయ్యారు. లిక్కర్ స్కామ్ కేసులో నిందితులకు దుబాయ్‌లో శ్రవణ్‌రావు ఆశ్రయం ఇచ్చాడని అధికారుల విచారణలో తేలడంతో నోటీసులు ఇచ్చారు. దీంతో ఆయన సిట్ ఆఫీసుకి వచ్చారు. అయితే మూడు గంటలుగా శ్రవణ్‌రావుని సిట్ అధికారులు విచారణ చేస్తున్నారు. దుబాయ్‌లో లిక్కర్ స్కామ్ నిందితులకు రెండు నెలల పాటు– శ్రవణ్‌రావు ఫ్లాట్‌లో ఉన్నట్లు– గుర్తించారు సిట్ అధికారులు. ఇప్పుడు ఏపీ లిక్కర్ స్కామ్ నిందితులకు ఆశ్రయం ఇవ్వడంపై శ్రవణ్‌రావుపై అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. సిట్ అధికారుల విచారణలో శ్రవణ్‌రావు నుంచి కీలక సమాచారం రాబట్టేందుకు యత్నిస్తున్నారు. లిక్కర్ స్కాం కేసులో కీలక నిందితులకు దుబాయ్‌లో శ్రవణ్‌రావు ఆశ్రయం కల్పించినట్లు– సిట్ అధికారులు గుర్తించారు. కిరణ్ కుమార్‌రెడ్డి, సైఫ్, అహ్మద్, వరుణ్ కుమార్, శివకుమార్, సైమన్, ప్రసన్, ప్రద్యుమ్నా, అవినాష్ రెడ్డి, అనిరుద్‌రెడ్డిలు ఎలా పరిచయం అంటూ ప్రశ్నల వర్షం కురిపించారు సిట్ అధికారులు. ఓ స్నేహితుడి ద్వారా పరిచయమని తెలిపారు శ్రవణ్‌రావు. ఆశ్రయం ఎందుకు కల్పించారని శ్రవణ్‌రావుని ప్రశ్నించారు సిట్ అధికారులు. అయితే ఈ విషయంలో మౌనంగా ఉండిపోయారు శ్రవణ్‌రావు. లిక్కర్ కేసులో వాళ్లు నిందితులు తెలుసా అంటూ శ్రవణ్‌రావుని నిలదీశారు. అయితే ఈ విషయం తనకు తెలియదని శ్రవణ్‌రావు బదులు ఇచ్చాడు. ఈ కేసులో కీలక నిందితులని తెలిసినా ఆశ్రయం ఇచ్చారా అంటూ మరోసారి ప్రశ్నించారు సిట్ అధికారులు. ఎవరి కోసం, ఎందుకోసం ఈ ఆశ్రయం కల్పించారని ప్రశ్నల వర్షం కురిపించారు. సిట్ ప్రశ్నలకు శ్రవణ్‌రావు సమాధానాలు దాటవేసే ప్రయత్నం చేస్తున్నట్లు– సమాచారం. అయితే, శ్రవణ్‌రావు సిట్ విచారణలో ట్విస్ట్ నెలకొంది. శ్రవణ్‌రావు సాక్షి మాత్రమేనా?నిందితుడా? అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. నిందితులకు దుబాయ్‌లో ఉద్దేశపూర్వకంగా ఆశ్రయం కల్పించాడా? ఉద్దేశపూర్వకంగా కల్పిస్తే ఈ కేసులో నిందితుడిగా చేరుస్తారా? అనే సందేహాలు వస్తున్నాయి. .

# కులగణన సర్వే నిర్వహించడం అంత తేలిక కాదు

### తెలంగాణలో రేవంత్ అంచనాలకు మించి రాణించారు

### సర్వేపై ఇచ్చిన ప్రజెంటేషన్‌లో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్

**న్యూఢిల్లీ,**

కులగణన సర్వే నిర్వహించడం అంత తేలిక కాదని తెలంగాణలో రేవంత్ రెడ్డి విజయవంతంగా కులగణన చేపట్టారని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ అన్నారు. రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ నేతలు అంచనాలకు మించి రాణించారని ప్రశంసించారు. దేశంలో సామాజిక న్యాయానికి ఇదో మైలురాయిగా నిలుస్తుందని పేర్కొన్నారు. రాష్ట్రంలో నిర్వహించిన కులగణన సర్వేపై ఢిల్లీలో ప్రజెంటేషన్ నిర్వహించారు. సామాజిక, ఆర్థిక, రాజకీయ, కుటుంబ సర్వేపై ఇచ్చిన ప్రజెంటేషన్‌లో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ పాల్గొన్నారు. ఒబిసి రిజర్వేషన్ల వ్యవహారం, రాష్ట్రం ఆమోదించి పంపించిన బిల్లుపై ఈ సమావేశంలో వివరించారు. ఈ సందర్భంగా రాహుల్ గాంధీ మాట్లాడుతూ.. ఆఫీసు రూముల్లో కూర్చొని కులగణన చేస్తే మంచి ఫలితాలు రావు. తెలంగాణ కులగణనలో దాదాపు 56 ప్రశ్నలు అడిగారు. దేశంలో నిర్వహించే కులగణనకు ఇది మార్గదర్శిగా నిలుస్తుంది. సరైన డేటా చేతిలో ఉంటేనే ఏదైనా చేయగలం. ఇప్పుడు తెలంగాణ చేతిలో సరైన డేటా ఉంది. వీధిస్థాయి వరకూ డేటా ఇప్పుడు సిద్ధంగా ఉంది. ఇండియాలో తెలంగాణకు ఉన్న స్థాయిలో డేటా మరే రాష్ట్రంలోనూ లేదు. ధనం, భూమి ఎవరి చేతుల్లో ఉన్నాయో తెలిపే డేటా తెలంగాణలో ఉంది. రిజర్వేషన్లపై 50 శాతం పరిమితిని ఎత్తేయాల్సిన అవసరం ఉంది. అది పూర్తిగా బిజెపి భావజాలం. కులగణనను సరైన రీతిలో బిజెపి సర్కారు చేయదు. దేశ అసలైన వాస్తవ చిత్రాన్ని బహిర్గతం చేయడానికి బిజెపి ఇష్టపడదని రాహుల్ అన్నారు. సమాజాన్ని వేగంగా డెవలప్ చేసే శక్తి ఒక్క విద్యకే ఉందన్నారు రాహుల్ గాంధీ. దేశానికి ఇంగ్లీషు విద్య ఇప్పుడుచాలా అవసరం.. దళిత, ఆదివాసీ పిల్లలు ఇంగ్లీషులో చదవాల్సిన టైం వచ్చిందన్నారు. ఇంగ్లీషు తోపాటు ప్రాంతీయ భాషలు కూడా ముఖ్యమే అన్నారు రాహుల్ గాంధీ. బీజేపీ నేతలు ఇంగ్లీషు వద్దంటున్నారు.. వారి పిల్లలు ఏం మీడియంలో చదువుతున్నారో నిలదీయాలన్నారు రాహుల్ గాంధీ. వెనకబడిన వర్గాల పిల్లలు ఇంగ్లీషు చదవకూడదా అని ప్రశ్నించారు రాహుల్ గాంధీ. తెలంగాణలో కులగణన చాలా స్ఫూర్తిదాయకంగా నిర్వహించారు. దేశంలో సామాజిక న్యాయానికి ఇదో మైలురాయి అని రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని అభినందించారు. దేశవ్యాప్తంగా కుల గణన చేపట్టాల్సిన అవసరం ఉంది.. కుల గణన నిర్వహణకు ఓ మార్గదర్శకం అన్నారు. కులగణన సక్సెస్ లో నిపుణుల కమిటీ– పాత్ర అద్భుతం అన్నారు. సరైన డేటా మన చేతిలో ఉంటే ఏదైనా చేయగలం.. ఇప్పుడు తెలంగాణ చేతిలో సంపూర్ణమైన డేటా ఉంది..తెలంగాణ అభివృద్దికి ఇది ఎంతో తోడ్పడుతుందన్నారు రాహుల్. కులగణన నిర్వహించడం బీజేపీ సర్కర్ ఇష్టపడదు.. దేశ ముఖచిత్రాన్ని ప్రదర్శించేందుకు బీజేపీ ఇష్టపడదన్నారు.




# మద్యం కేసులో నిజాలు వెలికి తీయాలి

### ఎంతగా అవినీతి జరిగిందో తేల్చాలి సిట్ విచారణపై షర్మిల తీవ్ర అసహనం

**విజయవాడ,**

గత ప్రభుత్వ హయాంలో జరిగిన మద్యం కుంభకోణం వెనుక దాగి ఉన్న కుట్రలు పూర్తిగా వెలికి తీయాలని కూటమి ప్రభుత్వాన్ని ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల డిమాండ్ చేశారు. విజయవాడలో పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల విలేకర్లతో మాట్లాడుతూ మద్యం కుంభకోణంపై స్పందించారు. ఈ సందర్భంగా వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఆ క్రమంలో మద్యం కుంభకోణంపై విచారణ జరుపుతున్న ప్రత్యేక దర్యాప్తు సంస్థ సిట్‌పైనా విమర్శలు గుప్పించారు. సిట్ పద్దతి చూస్తే కొండను తవ్వి ఎలుకను పట్టిన చందంగా ఉందన్నారు. డిస్టలరీల వద్ద కమీషన్‌లు, బినామీలు, నగదు రవాణా అంశాలతోపాటు– వైఎస్ జగన్‌కి నెలకు రూ.60కోట్లు– అందేవని మాత్రమే సిట్ అధికారులు చెబుతున్నారన్నారు. దీంతో మద్యం కుంభకోణంలో తయారీ నుంచి చివర విక్రయాల వరకు అవినీతి జరిగిందనేది అర్థమవుతుందని స్పష్టం చేశారు. ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా ఈ డిజిటల్ యుగంలో సైతం కేవలం నగదు రూపంలో మద్యం విక్రయాలు జరిపారని చెప్పారు. కేవలం బ్లాక్ మనీ కోసమే డిజిటల్ పేమెంట్లను నిలిపి వేశారని షర్మిల ఆరోపించారు. ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా నాటి ప్రభుత్వం చేసిన ఆర్థిక నేరంగా ఈ మద్యం విక్రయాలను ఆమె అభివర్ణించారు. రూ.3,500కోట్ల మద్యం కుంభకోణం ఒక్కటే కాదు.. పన్నులు ఎగ్గొట్టాలనే క్యాష్ పరంగా ఈ విక్రయాలు జరిపారని విమర్శించారు. ఈ మొత్తం వ్యవహారంపై పూర్తిగా విచారణ జరగాలని డిమాండ్ చేశారు. చివరకు నాన్ డ్యూటీ– పేమెంట్లు– మొత్తం బ్లాక్‌లోనే జరిగాయని చెప్పారు. ఈ మొత్తం వ్యవహారంపై విచారణ జరపాలని సీఎం చంద్రబాబును ఈ సందర్భంగా షర్మిల డిమాండ్ చేశారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో బ్రాండ్ లిక్కర్లను నిలిపివేసి చీప్ లిక్కర్ తయారీని ఎందుకు ప్రోత్సహించారని వైసీపీ అగ్రనేతను వైఎస్ షర్మిల సూటిగా ప్రశ్నించారు. ఇదంతా కుట్రలో భాగంగా జరిగిందన్నారు. గత ఐదేళ్లలో ముప్పై లక్షల మందికి కిడ్నీ సమస్యలు వచ్చాయని.. మరో ముప్పై వేల మందికి పైగా చీప్ లిక్కర్ కారణంగా చనిపోయారని చెప్పారు. కోట్లాది మంది ప్రజలు ఏదో ఒక రూపంలో అనారోగ్యం బారిన పడ్డారని విమర్శించారు. ఈ మొత్తం వ్యవహారంపై దృష్టి పెట్టాలని సిట్‌తోపాటు– సీఎం చంద్రబాబుకు సూచించారు. నాన్ డ్యూటీ– పెయిడ్ లిక్కర్ ఎంత అమ్మారో తేల్చాలన్నారు. డిజిటల్ పేమెంట్ ఆపడం వెనుకే అవినీతి ఉందన్నారు. వీటన్నింటికి వైఎస్ జగన్ సమాధానం చెప్పాలని ఈ విలేకర్ల సమావేశంలో నిలదీశారు. అసెంబ్లీ సమావేశాలకు వెళ్లి కేవలం క్యాష్ విధానం ఎందుకు అమలు చేశారో ప్రజలకు చెప్పాలని తన అన్న, వైసీపీ అధినేత వైఎస్ జగన్‌కు సూచించారు. నాసి రకం బ్రాండ్‌లకు ఎందుకు అనుమతి ఇచ్చారో కూడా చెప్పాలని డిమాండ్ చేశారు. అయితే ఈ మద్యం వ్యవహారంలో తనకు అనుకూలంగా ఉన్న అంశాలనే వైఎస్ జగన్ తరచూ చెబుతున్నారని చెప్పారు. రుషికొండను ఎందుకు తవ్వారో కూడా ఇంతవరకు వైఎస్ జగన్ సమాధానం చెప్పలేదన్నారు. వివేకా హత్యలో సాక్షి పత్రిక హార్ట్ ఎటాక్ అని ఎందుకు చెప్పిందో తెలియలేదన్నారు. జగన్ అసలు అంశాలను మరుగున పెట్టి.. మభ్యపెట్టి మాట్లాడటంలో దిట్ట అని వైఎస్ షర్మిల తెలిపారు. ఇక కాంగ్రెస్ పార్టీ ఎవరికీ బి టీమ్ కాదన్నారు. ప్రధాని మోదీకి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఇంకా దత్త పుత్రుడుగానే ఉన్నారని వ్యంగ్యంగా అన్నారు. వైఎస్ఆర్ వ్యతిరేకించిన బీజేపీకి వైఎస్ జగన్ ఊడిగం చేశారని మండిపడ్డారు. గత ప్రభుత్వ హయాంలో అనేక ప్రాజెక్టులను అదానీకి వైఎస్ జగన్ అడ్డగోలుగా కట్టబెట్టారని గుర్తు చేశారు. బీజేపీకి వైఎస్ జగన్ ఎప్పటికీ దత్త పుత్రుడేనని వైఎస్ షర్మిల విమర్శించారు.



# పవన్‌కు సిఎం చంద్రబాబు, లోకేశ్ అభినదనలు

### లోకేశ్‌ను ఆలింగనం చేసుకున్న పవన్ కల్యాణ్

### సినిమా అద్భుతంగా ఉందని బిజెపి అధ్యక్షుడు మాధవ్ కితాబు






**అమరావతి,**

ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ నటించిన సినిమా హరిహర వీరమల్లు విడుదల సందర్భంగా మంత్రులు అభినందనలు తెలిపారు. మంత్రి నారా లోకేష్‌ను పవన్ కల్యాణ్ ఆలింగనం చేసుకుని కృతజ్ఞతలు చెప్పారు . కేబినెట్ మీటింగ్ ముందు పవన్‌ను పిలిచి మరీ షేక్ హ్యాండ్ ఇచ్చి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అభినందనలు తెలిపారు. మరోవైపు.. విశాఖపట్నం మద్దిలపాలెంలో ఏపీ బీజేపీ చీఫ్ పీవీఎన్ మాధవ్ వీక్షించారు. ఈ సందర్భంగా మాధవ్ మీడియాతో మాట్లాడారు. పవన్ కల్యాణ్ డిప్యూటీ– సీఎం అయిన తర్వాత వచ్చిన మొదటి సినిమా అద్భుతంగా ఉందని ప్రశంసించారు. పవన్ కల్యాణ్ అద్భుత నటనతో ప్రేక్షకులను కట్టిపడేశారని కొనియాడారు. ప్రేక్షకులను రంజింప చేయడానికే కాకుండా ఆలోచింపచేయడానికి ఈ చిత్రం తీశారని అభివర్ణించారు. ఈ సినిమాలో మల్లయుద్ధం హైలెట్ అని... అన్నివర్గాల ప్రజలను పవన్ కల్యాణ్ మెప్పించారని చెప్పుకొచ్చారు. ఔరంగజేబు చేసిన అకృత్యాలు దాష్టికాలను ఈ చిత్రంలో బాగా చూపించారని కొనియాడారు. జిజియా పన్ను కట్టకపోతే ముస్లిమేతరులను వేధించిన తీరును బాగా చూపించారని ఉద్ఘాటించారు. మత సామరస్యాన్ని దెబ్బతీసిన ఔరంగజేబుపై సినిమా చేయడం చాలా సాహసమని నొక్కిచెప్పారు. భారతదేశ కీర్తి ప్రతిష్టలను నిలబెట్టిన వీరుల కథలను సినిమాగా తీసినందుకు పవన్ కల్యాణ్‌ని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నామని తెలిపారు. ఎంతో కష్టపడి తీసిన ఈ మూవీని ప్రేక్షకులు ఆదరించాలని ఏపీ బీజేపీ చీఫ్ పీవీఎన్ మాధవ్ కోరారు.---------------



# పవన్ వీరవిహారం హరిహరవీరమల్లు




## ఆకట్టుకున్న పవన్ నటన

పవన్‌కల్యాణ్ సినిమా అంటే అభిమానులకే కాదు, బాక్సాఫీస్‌కూ అదో పెద్ద పండగే.సుదీర్ఘ విరామం తర్వాత పవన్‌కల్యాణ్ కథానాయకుడిగా 'హరి హర వీరమల్లు' విడుదలయ్యింది. పవన్ కెరీర్‌లో నటిస్తున్న తొలి పీరియాడిక్ మూవీ కావడం, ఏపీ డిప్యూటీ- సీఎంగా బాధ్యతలు చేపట్టిన తర్వాత వస్తున్న సినిమా కావడంతో దీనిపై భారీ అంచనాలు ఉన్నాయి. పైగా పవన్ స్వయంగా ప్రచార కార్యక్రమాల్లో పాల్గొనడంతో ఆ అంచనాలు పెరిగాయి. 16వ శతాబ్దంలో మొదలయ్యే కథ ఇది. మొఘల్ చక్రవర్తి ఔరంగజేబు దిల్లీ పీఠంపై కూర్చొని ఎన్నెన్నో దురాగతాలకి పాల్పడుతూ పాలన కొనసాగిస్తుంటాడు. మత మార్పిడి కోసం దేశ ప్రజలని బలవంతం చేస్తుంటాడు. అందుకు ఒప్పుకోకుండా హిందువులుగానే జీవించేవాళ్ల నుంచి జిజియా పన్ను వసూలు చేస్తుంటాడు. మరోపక్క ప్రజలు ఆకలితో అలమటిస్తున్నా, వాళ్లని పట్టించు కోకుండా దేశ సంపదని తెల్లదొరలు దోచుకెళ్తుంటారు. వాళ్లకు అనుకూలంగా కొద్దిమంది రాజులు, వాళ్ల అనుచరులు పనిచేస్తూ ఉంటారు. వాళ్లందరికీ వీర మల్లు (పవన్ కల్యాణ్) అంటే హడల్. పెద్దవాళ్ల దగ్గరున్న సంపదని దోపిడీ చేసి పేదలకి పంచిపెడుతుంటాడు. బందరు నుంచి హైదరాబాద్ నవాబ్ కుతుబ్ షాహీ దగ్గరకు తీసుకెళు తున్న వజ్రాలపై కన్నేస్తాడు వీరమల్లు. తన బలగంతో చార్మినార్ వరకూ వచ్చి మరీ వజ్రాల్ని కాజేస్తాడు. అతని వీరత్వం గురించి తెలుసుకున్న కుతుబ్ షాహీ దిల్లీలో ఔరంగజేబు సింహాసనం పై ఉన్న కోహినూర్ వజ్రాన్ని తీసుకొచ్చే బాధ్యతని అతడికి అప్పజెబుతాడు. ఏ కారణాలతో అందుకు వీరమల్లు ఒప్పుకున్నాడు?హైదరాబాద్ నుంచి దిల్లీకి వెళ్లే క్రమంలో ఆయనకి ఎదురైన పరిస్థితులు ఎలాంటివి అన్నదే సినిమా కథ. మొత్తంగా ఈ మూవీలో పవన్ వీరవిహారం చేశాడనే చెప్పాలి. ఈ కథలో పంచమి (నిధి అగర్వాల్) ఎవరు ఆమెకీ వీరమల్లుకూ సంబంధం ఏమిటి.శత్రుదుర్భేధ్యమైన ఔరంగజేబు సామ్రాజ్యంలోకి వీరమల్లు ఎలా వెళ్లాడనేది చిత్ర కథ. చారిత్రాత్మక నేపథ్యం కారణంగా ఈ కథకి అలాంటి ఇబ్బందేమీ కలగలేదు. ఇప్పుడు ఎక్కువగా మాట్లాడుకుంటున్న సనాతన ధర్మం నేపథ్యాన్ని ఇందులో బలంగా స్పృశించారు. రాబిన్‌హుడ్ తరహా కథానాయకుడి పాత్రతోనూ, అభిమానుల్లో పూనకాలు తెప్పించే ఎలివేషన్స్‌తోనూ... ప్రేక్షకులకు బాగా కనెక్ట్ అయ్యే స్వధర్మం నేపథ్యంతోనూ తెరకెక్కడం ఈ సినిమాకి కలిసొచ్చాయి. కథానాయకుడు కోహినూర్ కోసం దిల్లీకి వెళ్లే క్రమంలో ఎదురయ్యే పరిస్థితులే ఇందులో కీలకం. వీరమల్లు పాత్రకు పవన్ జీవం పోశాడనే చెప్పాలి. ప్రథమార్ధంలో యాక్షన్ సీక్వెన్స్, పాటలు సినిమాకి ప్రధాన ఆకర్షణ. ముఖ్యంగా పోర్ట్‌లో ఫైట్, అందులో ఎలివేషన్స్ అభిమానులని మరింతగా అలరిస్తాయి. ఆ తర్వాత మల్లయోధులతో, కొనసాగింపుగా చార్మినార్ దగ్గర సాగే పోరాట సన్నివేశాలతోనూ, 'కొల్లగొట్టినాదిరో' పాటతోనూ ఫస్ట్ హాఫ్ సినిమా అంచనాలకి దీటు-గానే సాగుతుంది. విరామానికి ముందు కుతుబ్ షాహీ కోటలోని సన్నివేశాలు మరింతగా అలరించడంతోపాటు-, ద్వితీయార్ధంపై మరింతగా ఆసక్తిని రేకెత్తిస్తాయి.





# లాజిక్ లేకుండా పాత్రలు ఎంచుకోను

## పుష్ప ఫేమ్ ఫహాద్ ఫాజిల్

డిఫరెంట్ క్యారెక్టలు ఎంచుకుంటు-.. వరుస విజయాలతో తనదైన ముద్ర వేసుకున్న మలయాళ నటుడు ఫహాద్ ఫాజిల్. 'పుష్ప' మూవీతో తెలుగు ప్రేక్షకుల్లో కూడా తిరుగులేని గుర్తింపు సంపాదించుకున్నారు. ఇక ఇప్పుడు వడివేలుతో కలిసి నటించిన కామెడీ థ్రిల్లర్ 'మారీశన్' చిత్రంతో ప్రేక్షకులను పలకరించనున్నారు. జూలై 25న విడుదల కానున్న ఈ సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా ఫహాద్ ఓ ఇంటర్వ్యూలో ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. తన పాత్రల ఎంపిక వెనక గల ఆలోచనల గురించి చెబుతూ.. 'ఏ పాత్ర అయినా లాజిక్ లేకుండా ఎంచుకోను. గతేడాది విడుదలైన 'వేట్టయన్' సినిమాలో నేను తొలుత ఎ÷-లాన్ చేసిన క్యారెక్టర్ కాకుండా, స్వయంగా 'ప్యాట్రిక్ అలియాస్ బ్యాటరీ' అనే పాత్రను ఎంపిక చేసుకున్న. ఆ నిర్ణయం వల్ల దర్శకుడు టి.జె. జ్ఞానవేల్ స్క్రిప్ట్‌లో కొన్ని మార్పులు చేశారు. మనకు గుర్తింపు రావాలంటే పాత్ర ఎంపికలో లాజిక్ చాలా ఇంపార్టెరట్. ఇక వ్యక్తిగతంగా చెప్పాలి అంటే నేను సోషల్ మీడియా కు పూర్తిగా దూరం. వాట్సాప్ కూడా వాడడం మానేశాను. ఇప్పటికి సంవత్సరం దాటింది.. సాదా మొబైల్ వాడుతున్నాను. సినిమాలకు సంబంధించిన కమ్యూనికేషన్ మొత్తం ఈమెయిల్ ద్వారానే జరుగుతుంది' అని అన్నారు.

# రాజీ లేకుండా అద్భుతంగా చిత్రీకరణ

## రాజమౌళి-మహేశ్ బాబు మూవీపై ప్రృథ్వీరాజ్

తెలుగు సినిమా ఇండస్ట్రీలో అత్యంత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కుతున్న భారీ బడ్జెట్ చిత్రం ఎంబిఆర్ఎం29. ఇండియన్ సినిమా స్థాయిని అంతర్జాతీయంగా తీసుకెళ్లిన క్రియేటివ్ డైరెక్టర్ ఎస్.ఎస్. రాజమౌళి ఇప్పుడు మహేష్ బాబుతో మరో వండర్ క్రియేట్ చేయబోతున్నాడు. ఇంటర్నేషనల్ స్టాండర్డ్స్ తో తెరకెక్కుతున్న ఈ సినిమాపై వరల్డ్ వైడ్ బజ్ ఉంది. ఇప్పటిదాకా ప్యాన్ ఇండియా సినిమా కూడా చేయని మహేష్‌ని, ఏకంగా ఇంటర్నేషనల్ స్టార్‌ని చేసేందుకు రాజమౌళి ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుంటు-న్నారు. మాస్, యాక్షన్, అడ్వెంచర్, ఎమోషన్, విజువల్స్... ఇలా ప్రతి యాంగిల్‌లోనూ ది బెస్ట్ అనిపించుకునేలా తెరకెక్కించి శభాష్ అనిపించుకోవాలన్న లక్ష్యంతో జక్కన్న వర్క్ చేస్తున్నట్టు- తెలుస్తుంది. టాలీవుడ్ సూపర్ స్టార్ మహేశ్ బాబు, డైరెక్టర్ ఎస్.ఎస్. రాజమౌళి కాంబినేషన్‌లో రూపొందుతున్న ఈ ప్రాజెక్ట్ పై అంచనాలు రోజు రోజుకీ పెరిగిపోతున్నాయి.



ప్రస్తుతం షూటింగ్ దశలో ఉన్న ఈ పాన్ వరల్డ్ యాక్షన్ అడ్వెంచర్ ఫిల్మ్‌లో మలయాళ స్టార్ పృథ్వీరాజ్ సుకుమారన్ కీలక పాత్రలో నటిస్తున్నారు. తాజాగా ఆయన తన తాజా చిత్రం 'సర్జమీన్' ప్రమోషన్లలో భాగంగా ఈ మూవీ గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఈ ప్రాజెక్టు గురించి మాట్లాడుతూ..ఇప్పటివరకు ఎవ్వరూ ఊహించని విధంగా రాజమౌళి ఈ కథను తెరకెక్కిస్తున్నారు. ఇది ఓ అద్భుత దృశ్య కావ్యం. రాజమౌళి ఎంచుకునే ప్రతీ కథా భారీగా ఉంటు-ందనే సంగతి తెలిసిందే. ఈ చిత్రం కూడా అలానే ఉంటు-ంది. ఆయన కథను చెప్పడంతో పాటు-, విజువల్స్‌తో వండర్ క్రియేట్ చేయడంలో అసాధారణ ప్రతిభ కలిగిన దర్శకుడు అని అన్నారు. ?అంతేకాకుండా, ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా సినీ అభిమానులకు ఓ విజువల్ ట్రీట్‌గా నిలవనుందని పృథ్వీరాజ్ సుకుమారన్ హామీ ఇచ్చారు. ఇది మహేశ్ బాబు కెరీర్‌లోనే కాకుండా, ఇండియన్ సినిమా స్థాయిలో ఎంతో ప్రాధాన్యత కలిగిన ప్రాజెక్టుగా కనిపిస్తోంది. రాజమౌళి గత చిత్రాలు బాహుబలి, ఆర్ఆర్ఆర్ లాంటి బ్లాక్‌బస్టర్ విజయం సాధించగా, ఈ చిత్రం వాటికన్నా మరింత విస్తృతంగా తెరకెక్కుతుందని టాక్. ప్రపంచవ్యాప్తంగా తెలుగు సినీ ప్రేమికులతో పాటు-, ఇతర భాషల ఆడియెన్స్ కూడా ఈ చిత్రంపై ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఇప్పుడు పృథ్వీరాజ్ వ్యాఖ్యలతో ఈ ప్రాజెక్టుపై మరింత హైప్ ఏర్పడింది.





# దాడిచేసిన వారిని వదలొద్దు

## రిసిప్షనిస్ట్‌పై దాడిపై జాన్వీ స్పందన


మహారాష్ట్రలోని కళ్యాణ్ ప్రాంతంలో ఉన్న ఓ ఆసుపత్రిలో రిసెప్షనిస్ట్‌పై దాడి ఘటన సోషల్ మీడియాలో వైరల్‌గా మారిన విషయం తెలిసిందే. 25 ఏళ్ల రిసెప్షనిస్ట్ సోనాలి కలసార్‌పై గోకుల్ ఝా అనే వ్యక్తి దారుణంగా దాడి చేశాడు. అపాయింట్‌మెంట్ లేకుండా డాక్టర్ ఛాంబర్‌లోకి వెళ్లడానికి అనుమతించనందుకే ఈ దాడి జరిగినట్లు- తెలుస్తోంది. వైరల్ అయిన సీసీటీవీ ఫుటేజీలో, గోకుల్ ఝా రిసెప్షనిస్ట్‌ను కాలుతో తన్ని, ఆమె జుట్టు పట్టుకుని లాగి, నేలకేసి కొట్టడం స్పష్టంగా కనిపించింది. అక్కడే ఉన్న కొందరు అడ్డుకోవడానికి ప్రయత్నించినా, అతను తన దాడిని కొనసాగించాడు. ఈ దాడిలో రిసెప్షనిస్ట్‌కు తీవ్ర గాయాలవడంతో ఆమె ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ ఘటనకు సంబంధించి ఇప్పటికే అతడిపై పోలీసు కేసు నమోదు కాగా పలువురు ఈ ఘటనపై స్పందిస్తున్నారు. తాజాగా ఈ ఘటనపై నటి జాన్వీ కపూర్ కూడా తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. తన ఇన్‌స్టాగ్రామ్ స్టోరీస్‌లో జాన్వీ రాసుకోస్తూ.. ఇలాంటి వ్యక్తులు కచ్చితంగా జైలులో ఉండాలి. అసలు ఇలాంటి ప్రవర్తనను ఎవరైనా ఎలా సమర్థిస్తారు? ఎదుటి వ్యక్తిపై చేయి చేసుకోవడానికి వారికి ఎంత ధైర్యం? మానవత్వం లేకుండా ఇలాంటి హేయమైన చర్యకు పాల్పడిన వారికి కనీసం పశ్చాత్తాపం, అపరాధ భావం కూడా ఉండవా? ఈ ప్రవర్తన చూశాక ఎవరైనా వారితో కలిసి ఉండాలని కోరుకుంటారా? ఇది అత్యంత అవమానకరమైన, అమానుషమైన చర్య. మనం ఇలాంటి ప్రవర్తనను ఎప్పటికీ క్షమించకూడదు. ఈ ఘటనను తీవ్రంగా ఖండించి, నిందితుడిని కఠినంగా శిక్షించకపోతే అది మనందరికీ నిజంగా సిగ్గుచేటు-. ఈ వ్యక్తి జైలుకు వెళ్లాల్సిందే! అంటూ జాన్వీ పోస్టు చేసింది.

# కాలికి గాయమైనప్పటికీ బ్యాటింగ్‌కు వచ్చిన పంత్

ఇంగ్లాండ్‌తో మాంచెస్టర్‌లోని ఓల్డ్ ట్రాఫోర్డ్ వేదికగా జరుగుతున్న నాలుగో టెస్ట్ మ్యాచ్‌లో టీమిండియా కీపర్-బ్యాటర్ రిషబ్ పంత్ అద్భుతమైన సాహసం చేశారు. కాలి బొటనవేలికి ఫ్రాక్చర్ అయ్యి, వాచిపోయినప్పటికీ, నొప్పిని భరిస్తూనే రెండో రోజు బ్యాటింగ్‌కు దిగాడు. అతని ఈ తెగువకు మైదానంలో ఉన్న ప్రేక్షకులు, కామెంటేటర్లు స్టాండింగ్ ఒవేషన్ ఇచ్చి తమ గౌరవాన్ని చాటుకున్నారు. పంత్ క్రీజులోకి అడుగు పెడుతుండగా అభిమానులు భారీగా చప్పట్లు కొట్టడం, కేకలు వేయడం కనిపించింది. 27 ఏళ్ల పంత్ నిర్ణయాత్మక నాలుగో టెస్ట్ మొదటి రోజు క్రిస్ వోక్స్ వేసిన యార్కర్-లెంగ్త్ డెలివరీని రివర్స్ స్వీప్ చేసే ప్రయత్నంలో కాలి బొటనవేలికి బంతి తగిలింది. దీంతో తీవ్రమైన నొప్పికి గురై మైదానాన్ని వీడాడు. వెంటనే సాక్సులు, షూ తీయగా గాయం నుంచి రక్తం కారడం మొదలైంది. నొప్పి తీవ్రంగా ఉండటంతో అతన్ని గోల్ఫ్ కార్ట్ లో మైదానం నుండి తీసుకువెళ్లారు. ప్రాథమిక స్కానింగ్‌లో కాలి బొటనవేలికి మైనర్



కాంపౌండ్ ఫ్రాక్చర్ అయినట్లు తేలింది. దీంతో అతను కనీసం ఆరు వారాల పాటు విశ్రాంతి తీసుకోవాలని వైద్యులు సలహా ఇచ్చారు.అయితే, బీసీసీఐ అప్పటికే ఒక ప్రకటనలో పంత్ ఈ టెస్ట్ మిగిలిన రోజుల్లో వికెట్ కీపింగ్ చేయడని, ఆ బాధ్యతలను ధ్రువ్ జురేల్ స్వీకరిస్తాడని తెలియజేసింది. గాయం తీవ్రంగా ఉన్నప్పటికీ, జట్టు అవసరాల దృష్ట్యా పంత్ రెండో రోజు బ్యాటింగ్‌కు వచ్చే అవకాశాన్ని బీసీసీఐ పరిశీలించింది. పంత్ నొప్పితో నడుస్తున్నప్పటికీ, జట్టు కోసం క్రీజులో నిలబడాలనే అతని పట్టుదల నిజంగా ప్రశంసనీయం. ఈ గాయం కారణంగా అతను సిరీస్‌కు దూరం అయ్యే ప్రమాదం ఉందని కూడా వార్తలు వచ్చాయి.పంత్ గాయపడినప్పటికీ బ్యాటింగ్‌కు రావడాన్ని అందరూ అభినందించారు. అయితే, శార్దూల్ ఠాకూర్ కూడా తన 88 బంతుల్లో 41 పరుగుల కీలక ఇన్నింగ్స్‌తో అంతే ప్రశంసలు అందుకున్నాడు. రెండో రోజు ఆట ప్రారంభమైన తర్వాత జోఫ్రా ఆర్చర్ తన మొదటి ఓవర్‌లోనే రవీంద్ర జడేజాను 20 పరుగుల వద్ద ఔట్ చేయడంతో ఇంగ్లాండ్‌కు ఆత్మవిశ్వాసం పెరిగింది. కానీ, ఠాకూర్, వాషింగ్టన్ సుందర్ కలిసి ఇంగ్లాండ్ బౌలర్ల దాడిని సమర్థవంతంగా ఎదుర్కొన్నారు.బెన్ స్టోక్స్ బౌలింగ్‌లో ఠాకూర్ 41 పరుగుల వద్ద బెన్ డకెట్ కు స్లిప్‌లో క్యాచ్ ఇచ్చి ఔటయ్యాడు. ఈ పార్టనర్ షిప్ విడిపోయిన తర్వాతే పంత్ క్రీజులోకి వచ్చాడు. వర్షం కారణంగా ముందుగానే షెడ్యూల్ చేసిన సమయం కంటే 10 నిమిషాల ముందే రెండో రోజు భోజన విరామం ప్రకటించారు. భోజన విరామం సమయానికి భారత్ 6 వికెట్లు కోల్పోయి 321 పరుగులు చేసింది. పంత్ హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు.



# వీడ్కోలు మ్యాచ్‌లో గర్జించిన ఆండ్రీ రస్సెల్


వెస్టిండీస్ దిగ్గజ ఆల్ రౌండర్ ఆండ్రీ రస్సెల్ తన చివరి అంతర్జాతీయ మ్యాచ్‌లో కూడా బ్యాట్ విధ్వంసం సృష్టించింది. తన కెరీర్‌లో ఎన్నో తుఫాన్ ఇన్నింగ్స్‌లు ఆడిన రస్సెల్, ఆస్ట్రేలియాతో జరిగిన ఈ మ్యాచ్‌లో కంగారూ బౌలర్లను ఉతికారేశాడు. డేంజరస్ బ్యాటింగ్‌కు పేరుగాంచిన రస్సెల్.. తన పవర్ హిట్టింగ్‌ను మరోసారి ప్రదర్శించి సిక్సర్లు బాదేశాడు. అయితే, రస్సెల్ విజయంతో అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలకలేకపోయాడు. ఎందుకంటే ఆస్ట్రేలియా వెస్టిండీస్‌తో జరిగిన ఈ రెండవ టీ20 అంతర్జాతీయ మ్యాచ్‌ను 8 వికెట్ల తేడాతో గెలుచుకుని సిరీస్‌లో 2-0 ఆధిక్యంలో ఉంది.ఆస్ట్రేలియాతో జరుగుతున్న టీ20 సిరీస్‌లో రెండో మ్యాచ్ తన



అంతర్జాతీయ కెరీర్‌లో చివరి మ్యాచ్ అని ఆండ్రీ రస్సెల్ ఇప్పటికే ప్రకటించాడు. ఈ మ్యాచ్‌లో, వెస్టిండీస్ జట్టులో సగం మంది 98 పరుగుల వద్ద పెవిలియన్‌కు తిరిగి వచ్చినప్పుడు రస్సెల్ క్రీజులోకి వచ్చాడు. రస్సెల్ వచ్చిన వెంటనే, అతను తన బలాన్ని ప్రదర్శించి ఫోర్లు, సిక్సర్లు




కొట్టడం ప్రారంభించాడు. అయితే, సెంచరీ వైపు వేగంగా కదులుతున్న రస్సెల్ నాథన్ ఎల్లిస్ ఉచ్చులో చిక్కుకుని అవుట్ అయ్యాడు. రస్సెల్ 15 బంతుల్లో 36 పరుగులు చేశాడు. అతని ఇన్నింగ్స్‌లో నాలుగు సిక్సర్లు, రెండు ఫోర్లు ఉన్నాయి.వెస్టిండీస్ జమైకాలో జరిగిన ఈ మ్యాచ్‌లో ఆస్ట్రేలియా 8 వికెట్ల తేడాతో గెలిచింది. టాస్ ఓడిన తర్వాత, ముందుగా బ్యాటింగ్ చేసిన వెస్టిండీస్ 8 వికెట్ల నష్టానికి 172 పరుగులు చేసింది. దీనికి ప్రతిస్పందనగా, ఆస్ట్రేలియా జట్టు దూకుడుగా బ్యాటింగ్ చేసి కేవలం 15.2 ఓవర్లలోనే విజయం సాధించింది. ఆ జట్టు గ్లెన్



మాక్స్‌వెల్ (12), కెప్టెన్ మిచెల్ మార్ష్ (21) వికెట్లను 42 పరుగులకే కోల్పోయింది. ఆ తర్వాత, జోష్ ఇంగ్లిస్ (33 బంతుల్లో 5 సిక్సర్లు, 7 ఫోర్లతో 78 పరుగులు), కామెరాన్ గ్రీన్ (32 బంతుల్లో 56 పరుగులు)తో కలిసి మూడో వికెట్‌కు 131 పరుగుల అజేయ భాగస్వామ్యాన్ని నెలకొల్పి ఆస్ట్రేలియాకు 28 బంతులు మిగిలి ఉండగానే విజయాన్ని అందించారు. తన చివరి అంతర్జాతీయ మ్యాచ్ ఆడిన రస్సెల్‌కు మ్యాచ్ ప్రారంభానికి ముందు అతని సహచరులు మరియు , ఆస్ట్రేలియా ఆటగాళ్లు 'గార్డ్ ఆఫ్ హానర్' ఇచ్చారు. వెస్టిండీస్ క్రికెట్ బోర్డు తన అధికారిక సోషల్ మీడియా హ్యాండిల్‌లో ఈ వీడియోను కూడా పోస్ట్ చేసింది. దీంతో పాటు గిటార్ తీగలతో కూడిన బ్యాట్‌ను బహుమతిగా ఇచ్చారు. అభిమానులు, జట్టు సభ్యులు, సహోద్యోగుల గౌరవం, ప్రేమకు రస్సెల్ తన కృతజ్ఞతలు తెలిపారు.

# మళ్లీ ఎప్పుడూ ఇలాంటి రిస్కీ షాట్స్ ఆడకు

## పంత్‌కు రికీ పాంటింగ్ విలువైన సలహా

ఇంగ్లండ్‌తో నాలుగో టెస్ట్‌లో రివర్స్ స్వీప్ షాట్ ఆడబోయి తీవ్రంగా గాయపడిన టీమిండియా స్టార్ వికెట్ కీపర్ రిషభ్ పంత్‌కు ఆస్ట్రేలియా దిగ్గజ బ్యాటర్ రికీ పాంటింగ్ విలువైన సలహా



ఇచ్చాడు. మళ్లీ ఎప్పుడూ ఇలాంటి రిస్కీ షాట్స్ ఆడవద్దని సూచించాడు. మాంచెస్టర్ వేదికగా జరుగుతున్న మ్యాచ్‌లో పంత్ తీవ్రంగా గాయపడిన విషయం తెలిసిందే. క్రిస్ వోక్స్ బౌలింగ్‌లో రిషభ్ పంత్ రివర్స్ స్వీప్ ఆడే ప్రయత్నం చేయగా.. బంతి నేరుగా అతని కుడి పాదానికి బలంగా తాకింది. దాంతో తీవ్ర గాయమై రక్త స్రావమైంది.రిషభ్ పంత్ గాయంపై స్పందించిన రికీ పాంటింగ్.. ఫ్రాక్చర్ కావద్దని కోరుకున్నాడు. పంత్ దూరమైతే టీమిండియా తీరని నష్టమని చెప్పాడు. 'నేల మీద పాదం పెట్టేందుకు రిషభ్ పంత్ అల్లాడిపోయాడు. గోల్ఫ్ కార్ట్ వచ్చేవరకూ దాదాపు ఆరు నిమిషాల పాటు చాలా ఇబ్బందిపడ్డాడు. బంతి తగిలిన వెంటనే అతని పాదం వాచిపోయింది. ఈ వాపే ఆందోళనకు గురిచేస్తోంది. పాదం ఎముక ఏమైనా విరిగిందా? అనే సందేహం కలుగుతోంది.విరగడం లేదా ఫ్రాక్చర్ అయితే మాత్రం పంత్ ఈ మ్యాచ్‌కు దూరమైనట్లే. అలాకాకుండా ఉంటే మాత్రం పంత్‌ను వైద్య సిబ్బంది బ్యాటింగ్‌కు రెడీ చేస్తోంది. మళ్లీ ఎప్పుడూ ఇలాంటి రిస్కీ రివర్స్ స్వీప్ షాట్లను పంత్ ఆడడని ఆశిస్తున్నా. మ్యాచ్ పరిస్థితిని గమనిస్తే శార్దూల్ ఠాకూర్ మెరుగ్గానే బ్యాటింగ్ చేశాడు. కానీ పంత్ ఆడిన విధానం.. అతను తీసుకొచ్చే జోష్ టీమిండియాకు చాలా అవసరం. పంత్ క్రీజులో ఉంటే ప్రత్యర్థి ఆటగాళ్లపై ఒత్తిడి ఉంటుంది. భారత అభిమానులంతా పంత్ గాయం తీవ్రమైంది కాకూడదని కోరుకోవాలి. అతను దూరమైతే టీమిండియాకు తీవ్ర నష్టం జరుగుతుంది.'అని రికీ పాంటింగ్ చెప్పుకొచ్చాడు. అయితే స్కానింగ్‌లో రిషభ్ పంత్ కుడి కాలి చిటికెన వేలుకు ఫ్రాక్చర్ అయినట్లు తేలింది. దాంతో వైద్యులు అతనికి 6 వారాలా విశ్రాంతి తీసుకోవాలని చెప్పినట్లు వార్తలు వస్తున్నాయి. అయితే పంత్ గాయంపై బీసీసీఐ ఇప్పటి వరకు ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు.

# చిన్న సినిమా సైయారా ...పెద్ద విజయం

బాలీవుడ్‌లో చిన్న సినిమాగా విడుదలై రికార్డులు సృష్టిస్తుంది సైయారా చిత్రం. ప్రేక్షకుల అంచనాలకు మించి ఈ చిత్రం వారం రోజుల్లోనే ఏకంగా రూ.150 కోట్ల భారీ వసూళ్లను రాబట్టి బాక్సాఫీస్ వద్ద సంచలనం క్రియేట్ చేస్తుంది. సాధారణంగా భారీ బడ్జెట్‌తో, పెద్ద స్టార్లతో తెరకెక్కే చిత్రాలు మాత్రమే ఈ స్థాయిలో వసూళ్లను సాధిస్తుంటాయి. అయితే, 'సైయారా' చిత్రం కంటెంట్ బలంగా ఉంటే చిన్న చిత్రాలు కూడా పెద్ద విజయాలను నమోదు చేయగలవని మరోసారి నిరూపించింది. ఆషికి 2, ఎక్ విలన్, ఆవరాపన్, వంటి చిత్రాలతో బ్లాక్ బస్టర్‌లు అందుకున్న దర్శకుడు మోహిత్ సూరి ఈ సినిమాకు దర్శకత్వం వహించగా.. ఈ చిత్రంతో ఆహాన్ పాండే, అనిత్ పడ్డా బాలీవుడ్‌కి ఎంట్రీ ఇచ్చారు. లవ్ బ్యాక్‌డ్రాప్‌లో వచ్చిన ఈ చిత్రం ఎటు-వంటి మౌత్‌టాక్ లేకుండా బాక్సాఫీస్ వద్ద దూసుకుపోతుంది. తొలిరోజే రూ.21 కోట్ల వసూళ్లను రాబట్టిన ఈ చిత్రం రెండో రోజు రూ.24 కోట్లు-, మూడో రోజు రూ.35 కోట్ల వసూళ్లను రాబట్టింది. ఇక ఈ చిత్రం విడుదలైన ఆరు రోజులకే రూ.150 కోట్ల వసూళ్లను సాధించినట్లు- చిత్రబృందం ప్రకటించింది. దీంతో చాలా రోజుల తర్వాత బాలీవుడ్‌కి మంచి హిట్ వచ్చిందని అభిమానులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు 'సైయారా' టీ-మ్ ఈ అనూహ్య విజయం పట్ల సంతోషం వ్యక్తం చేస్తోంది.

# భారత టెక్కీలను దూరం పెట్టండి

## అమెరికన్లకు ఉద్యోగాలపై ఫోకస్ పెట్టాలి

## గూటుల్, మైక్రోసాఫ్ట్‌లకు ట్రంప్ సూచన

వాషింగ్టన్,

గూగుల్, మైక్రోసాఫ్ట్ లాంటి మేటి టెకీ కంపెనీలకు అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ గట్టి వార్నింగ్ ఇచ్చారు. విదేశీ ఉద్యోగులను తీసుకోవడం ఆపేయాలన్నారు. ముఖ్యంగా ఇండియా లాంటి దేశం నుంచి టెకీలను రిక్రూట్ చేసుకోవద్దు అన్నారు. వాషింగ్టన్‌లో జరిగిన ఏఐ సదస్సులో ఆయన మాట్లాడారు. అమెరికా కంపెనీలు స్వదేశంలో ఉద్యోగాలు క్రియేట్ చేయడంపై ఫోకస్ పెట్టాలన్నారు. చైనాలో ఫాక్టరీలు నిర్మించడం కానీ, భారతీయ టెకీ ఉద్యోగులను రిక్రూట్ చేయడం లాంటివి వద్దన్నారు. టెకీ కంపెనీలు ప్రదర్శిస్తున్న గ్లోబల్ మైండ్‌సెట్‌ను ఆయన విమర్శించారు. ఇలాంటి విధానం వల్ల అనేక మంది అమెరికన్లు ఇబ్బంది పడుతున్నట్లు- చెప్పారు. అమెరికా స్వేచ్ఛను వాడుకుని కొన్ని టాప్ కంపెనీలు అధిక లాభాలు గడించినట్లు- తెలిపారు. ఆ కంపెనీలు విదేశాల్లో ఎక్కువగా పెట్టు-బడి పెట్టాయన్నారు. ట్రంప్ అధ్యక్ష హయంలో ఇక రోజులు ఉండవని ఆయన అన్నారు. అమెరికాలో ఉదారమైన ప్రయోజనాలను పొందుతూ చైనాలో కర్మాగారాలను నిర్మిస్తున్నాయని అమెరికా దిగ్గజ కంపెనీలపై ట్రంప్ మండిపడ్డారు. గూగుల్, మైక్రోసాఫ్ట్ సహా కొన్ని కంపెనీలు అక్కడ భారత్ నుంచి ఉద్యోగులను నియమించుకుంటున్నాయని ట్రంప్ ఆగ్రహం వ్యక్తం చేశారు. చైనాలో తమ పరిశ్రమలను నిర్మించడం, అక్కడ భారత్ కు చెందిన కార్మికులను నియమించుకోవడం ద్వారా సదరు అమెరికా కంపెనీలు అమెరికన్ల విశ్వాసాన్ని కోల్పోయాయని అన్నారు. తన హయాంలో ఇక ఆ రోజులు ముగిసిపోయినట్టేనని చెప్పిన ట్రంప్.. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రేసులో గెలవడానికి దేశభక్తి కావాలన్నారు. ఏఐ రంగంలో అమెరికాను మొదటి స్థానంలో ఉంచాలని టెక్ కంపెనీలను ట్రంప్ కోరారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రేసులో విజయం సాధించడానికి సిలికాన్ వ్యాలీ లోపల, వెలుపల కొత్త దేశభక్తి, జాతీయ విధేయత అవసరమని ట్రంప్ సూచించారు. అమెరికా టెక్ పరిశ్రమ చాలా కాలం వరకు రాడికల్ గ్లోబలిజాన్ని అనుసరించిందని.. ఇది మిలియన్ల మంది అమెరికన్లకు అపనమ్మకాన్ని కలిగించిందన్నారు.

# సిమ్లా-మనాలికి ప్లాన్ చేస్తున్నారా..?

సంవత్సరానికి వెల్‌కం చెప్పేందుకు అందరూ రెడీ అవుతున్నారు. అయితే, చాలా మంది వినూత్నంగా న్యూ ఇయర్‌ను సెలబ్రేట్ చేసుకోవాలని భావిస్తుంటారు. స్నేహితులు, కుటుంబీకులతో కలిసి పార్టీలు జరుపుకోవడం లేదంటే విహార యాత్రలకు ప్లాన్ చేసుకుంటారు. ఈ క్రమంలో భారత్‌లోని అనేక పర్యాటక ప్రాంతాలను సందర్శించవచ్చు. న్యూ ఇయర్ సందర్భంగా పర్యాటక ప్రాంతాలకు తాకిడి పెరుగుతుంటుంది. ఈ క్రమంలో ఏదైనా పర్యాటక ప్రాంతానికి వెళ్లాలనుకుంటే.. వెళ్లబోయే ప్రాంతానికి సంబంధించిన పూర్తి సమాచారం తెలుసుకొని వెళ్లే సమయంతో పాటు పర్యటనను సాఫీగా సాగేందుకు అవకాశం ఉంటుంది. ఈ న్యూ ఇయర్‌కు హిమాచల్‌ప్రదేశ్‌లోని హిల్ స్టేషన్స్‌ను సందర్శించాలనుకుంటున్నారా..? అక్కడ హెూటల్స్ ఎంత ఖర్చవుతుంది ? సందర్శించాల్సిన ప్రాంతాలు ఏమున్నాయ్.. అక్కడి వాతావరణం ఎలా ఉంటుందో తెలుసుకుందాం రండి..!

## నూతన సంవత్సరంలో సిమ్లా-మనాలి పర్యటన..


శీతాకాలం సీజన్‌లో హిల్ స్టేషన్ల అందం మరింత పెరుగుతుంది. హిమాచల్ ప్రదేశ్‌లోని అనేక హిల్ స్టేషన్లలో హిమపాతం కనిపిస్తుంది. మంచుతో కప్పబడిన ప్రాంతాలను చూసేందుకు సుదూర ప్రాంతాల నుంచి పర్యాటకులు తరలివస్తుంటారు. ప్రతి సంవత్సరం నూతన సంవత్సరం సమయంలో సిమ్లా-మనాలిలో పర్యాటకుల సంఖ్య పెరుగుతుంది. ఈ ఏడాది ఒక్క క్రిస్మస్ సందర్భంగా సిమ్లాలో ఒక్కరోజే 13 వేలకుపైగా వాహనాలు వచ్చాయి. ఇందులో 6వేలు సోలన్ నుంచి సిమ్లాకు, దాదాపు 3వేల వాహనాలు సిమ్లా నుంచి సోలాన్‌కు వెళ్లాయి. మనాలిలో సైతం దాదాపు పరిస్థితి ఉన్నది. పర్యాటకులతో కిటకిటలాడుతున్న సిమ్లా, మనాలిలో ట్రాఫిక్ జామ్ సమస్య ఎదురైంది. కొత్త సంవత్సరం సందర్భంగా ట్రాఫిక్ సమస్య ఎదురయ్యే అవకాశం ఉన్నది. వాహనాల్లో వెళ్లాలనుకుంటే మాత్రం వారాంతంలోపే పర్యాటక ప్రాంతాలకు చేరుకోవాలి. ఎక్కువ మంది పర్యాటకులు లేని ప్రదేశాలకు వెళ్తే కొత్త వేడుకలను ఆనందంగా జరుపుకునే వీలుంటుంది.

## సిమ్లా-మనాలి చేరుకోవడం ఎలా?

ఢిల్లీ నుంచి సిమ్లా దాదాపు 343 కిలోమీటర్ల దూరంలో ఉంటుంది. ఎనిమిది గంటల్లోనే అక్కడికి చేరుకోవచ్చు. రైలులో వెళ్లినట్లయితే కల్కా నుంచి రైలు మారాల్సి ఉంటుంది. రైలు మార్గంలో బరోగ్ సమీపంలో కిలోమీటర్ కంటే ఎక్కువగా విస్తరించి ఉన్న పొడవైన సొరంగం నుంచి అద్భుతమైన దృశ్యాలను వీక్షించేందుకు అవకాశం ఉంటుంది. ఢిల్లీ నుంచి మనాలికి దాదాపు 503 కిలోమీటర్లు. మనాలికి చేరుకునేందుకు 12 గంటల సమయం పడుతుంది. ఢిల్లీ నుంచి అంబాలా క్యాంట్ వరకు రైలు అందుబాటులో ఉంది. అక్కడ నుండి బస్సుల్లో మనాలికి చేరుకోవచ్చు.

## సిమ్లా-మనాలిలో హెూటల్ ఛార్జీలు

పర్యాటకుల సంఖ్య పెరగడంతో చాలా వరకు హెూటల్స్ న్యూ ఇయర్‌కు ముందుగానే బుకింగ్స్ అవుతున్నాయి. తక్కువ ధరల్లో హెూటల్స్ గదులు పొందడం కొంత కష్టంగా మారుతుంది.



శీతాకాలం సీజన్ కావడంతో పర్యాటకులు భారీగా వస్తుండడంతో హెూటళ్లలో రూమ్ ధరలు సైతం పెరుగుతున్నాయి. న్యూ ఇయర్‌కు ఏదైనా పర్యాటక ప్రాంతానికి వెళ్లనున్నట్లయితే.. ముందుగా ఆన్‌లైన్ హెూటల్ బుకింగ్ చేసుకుంటే బెటర్. తద్వారా అక్కడికి చేరుకున్న రూమ్‌ల కోసం తిరగాల్సిన పని ఉండదు. అదే సమయంలో ఎక్కువ ధర పెట్టాల్సిన అవకాశం రాకుండా ఉంటుంది. న్యూ ఇయర్ సందర్భంగా సిమ్లాలో హెూటల్ ఛార్జీ రూ.1,500 కంటే ఎక్కువగానే ఉంటుంది. మనాలిలో ఒకే రోజుకు రూ.1000 వరకు హెూటల్ గదులు అందుబాటులో ఉంటాయి. రద్దీ అధికంగా ఉన్న సమయంలో గదుల రేట్లను పెంచే అవకాశాలుంటాయి. ఈ క్రమంలో అడ్వాన్స్‌డ్ బుకింగ్ చేసుకుంటే ఇబ్బందులుండవు.



# భూసార పరీక్షలతో అధిక దిగుబడి

## మట్టి స్వభావం తెలుసుకునేందుకు మంచి అవకాశం ఇతర పంటల సాగుకు సమాయత్తమవుతున్న రైతులు వ్యవసాయశాఖ డివిజన్ అధికారి సత్యనారాయణ

రాష్ట్రంలో రైతులు వరికి బదులుగా ఇతర పంటలపై దృష్టి సారించాలని ప్రభుత్వం అవగాహన కార్యక్రమాలు, ప్రచారం చేస్తున్నది. ముఖ్యంగా రైతులు ఆరుతడి పంటలైన కూరగాయలు, పప్పుదినుసులు సాగుచేయాలని ప్రభుత్వం తెలియజేస్తున్నందున ప్రతిరైతు తమ వ్యవసాయ పొలాల్లో అనుకూలంగా పండేపంటల వివరాలు తెలుసుకునేందుకు రైతులు తమ వ్యవసాయ పొలాల్లో మట్టి నమూనాలు సేకరించి భూసార పరీక్షలు తప్పనిసరిగా చేయించుకుని అనుకూలమైన పంటలను సాగుచేసుకున్నట్లయితే అధిక దిగుబడులు సాధించుకునేందుకు అవకాశముందని ప్రతిరైతు భూసార పరీక్షలు తప్పనిసరిగా చేయించుకుంటే ఎంతో మేలని వ్యవసాయ నిపుణులు అంటున్నారు.రైతు తన పొలంలో అధిక దిగుబడి పొందాలన్నా రసాయన ఎరువుల వాడకం తగ్గించాలన్నా ముందుగా భూసార పరీక్షలు చేయించాలి. మట్టి స్వభావం తెలుసుకోవాలన్నా భూమిలో ఎలాంటి పంటలు పండించుకోవాలన్నా ఏయే ఎరువులు ఎంత మోతాదులో వాడాలో తెలుసుకోవాలన్నా పరీక్ష ఫలితాలకు అనుగుణంగా వాడితే రైతుకు పెట్టుబడి తగ్గడమే కాకుండా ఆశించిన దిగుబడులు వచ్చే అవకాశముంది.ప్రస్తుతం పంటల సాగుకోసం తెలంగాణ వ్యాప్తంగా వ్యవసాయ అధికారులు భూసార పరీక్షలు నిర్వహించేందుకు మట్టి నమూనా సేకరిస్తున్నారు. భూసార పరీక్ష వల్ల కలిగే లాభాలను రైతులకు వివరిస్తున్నారు. యాసంగి పంటల సాగు ప్రారంభంకానున్న నేపథ్యంలో భూసార పరీక్షలకు తరుణమిదేనని అధికారులు పేర్కొంటున్నారు. పంటలు సాగుచేసుకునే ప్రతి రైతు తప్పనిసరిగా భూసార పరీక్షలు చేయించుకోవాలని వ్యవసాయాధికారులు తెలుపుతున్నారు.

## మట్టి నమూనా సేకరించే విధానం..

రైతు తన పొలంలో ఒక ఎకరంలో కనీసం ఆరు నుంచి ఎనిమిది చోట్ల ఆంగ్ల అక్షరం వీ(%ఎ%)ఆకారంలో ఆరు నుంచి ఎనిమిది అంగుళాల లోతు వరకు అంచు మట్టిని తీయాలి. సేకరించిన నమూనాలను బాగా కలిపి శుభ్రమైన గోనె సంచిలో తీసుకోవాలి. ఆ మట్టిని నీడలో పరిచిఆరబెట్టాలి. తర్వాత మట్టిని ఒక పొరగా చేసి నాలుగు భాగాలుగా విభజించాలి. మూలలకు ఎదురుగా ఉన్న మట్టిని తీసుకుని మిగిలిన మట్టిని పారేయాలి. ఇలా కనీసం అరకిలో మట్టి వచ్చే వరకు తీసుకోవాలి.ఇలా తీసుకున్న మట్టిని ఒక ప్లాస్టిక్ సంచిలో వేసి రైతు వివరాల వాటిలో ఉంచాలి. భూసార పరీక్షల కేంద్రానికి వ్యవసాయశాఖ అధికారి ద్వారా పంపించాలి. మట్టిని భూసార పరీక్ష కేంద్రంలో పరీక్ష చేసి మట్టిలో ఉన్న లవణాలు, సేంద్రియ కర్బనాలు, నత్రజని, భాస్వరం పొటాష్ తదితర పోషకాల స్థాయిని అధిక దిగుబడికి వాడాల్సిన ఎరువుల మోతాదును సూచిస్తారు.

## భూసార పరీక్షలతో లాభాలు..

పొలాల్లోని ప్రధాన పోషకాలు, సూక్ష్మ పోషకాల స్థాయిని తెలుసుకోవచ్చు. మట్టి పరీక్షల ఫలితాలతో ఏ పంట వేయాలి. ఏ పంటకు ఏయే ఎరువులు ఏ మోతాదులో వేయాలి. అనే విషయాలు తెలుసుకునే అవకాశం ఉంది.పంట పొలాల్లో చౌడ ఆమ్లస్థాయిని నిర్ధారించి వాటిని తగ్గించేందుకు అవసరమైన యాజమాన్య పద్ధతులు పాటించే అవకాశం ఉంటుంది. రసాయన ఎరువులపై అనవసర ఖర్చును తగ్గించుకునే అవకాశం ఉంటుంది.

## 20 నుంచి 30 రోజుల్లో ఫలితాలు..

భూసార పరీక్షకు సేకరించిన మట్టిని వ్యవసాయాధికారులు పరీక్షా కేంద్రాలకు పంపుతారు. అధికారులు పంపిన తర్వాత ఇరవై నుంచి ముప్పై రోజుల్లో ఫలితాలను ఆన్‌లైన్‌లో అందజేస్తారు. దీంతోపాటు రైతుకు భూసార పరీక్షలకు సంబంధించిన ఆరోగ్యకార్డును అందజేస్తారు. ప్రస్తుతం భూసార పరీక్షల మట్టిని సేకరించి అందిస్తే కనీసం నెలరోజుల వరకు ఫలితాలు వచ్చే అవకాశం ఉంటుంది. ఏటా సగం రైతులకు సంబంధించిన భూసార పరీక్షలు చేయడానికి ప్రభుత్వం నిర్ణయించింది. ఇప్పటికే సగం మంది రైతులకు చెందని భూసార పరీక్షలు పూర్తిచేయాలనే లక్ష్యంతో అధికారులు పనిచేస్తున్నారు.

## భూసార పరీక్షలు తప్పనిసరి

రైతులు భూసార పరీక్షలు చేయించుని తమ వ్యవసాయ పొలాల్లో అనుకూలమైన పంటలను సాగుచేసుకునేందుకు వీలుంటుంది. అదేవిధంగా అధిక దిగుబడులు సాధించేందుకు సులువుగా ఉంటుంది. భూ సారాన్ని బట్టి ఎంతమేరకు ఎరువులను వాడవచ్చునేది తెలిస్తుంది. ప్రస్తుతం రైతులు వరికి బదులుగా ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి సారించాలన్న ప్రభుత్వ ఆదేశాల మేరకు తమ పొలాల్లో ఏయేపంటలు సాగుచేసుకుంటే బాగుంటుందో తెలుసుకునేందుకు భూసార పరీక్షలు తప్పనిసరిగా చేయించుకోవాలి. రైతులు భూసార పరీక్షలు చేయించడం ద్వారా మంచి దిగుబడులు సాధించవచ్చు.



# జిల్లా పోలీసు అధికారులతో నేర సమీక్షా సమావేశం

-నేరాల అదుపునకు ప్రత్యేక దృష్టి సారించాలి జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్ ఐపీఎస్ :

- -పెండింగ్ కేసుల సంఖ్య తగ్గించేలా చర్యలు తీసుకోవాలని సూచన

చట్టాల పై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉంటూ, నిందితులకు శిక్ష పడే విధంగా పని చేయాలి







.(అక్షర కలం)నల్లగొండ జూలై 25

జిల్లాలో నేరాలపై ప్రత్యేక దృష్టి సారించడంతో పాటు వాటిని అదుపు చేయడానికి మరింత సమర్ధవంతమైన చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పి గారు పోలీసు అధికారులకు సూచించారు.జిల్లా పోలీసు కార్యాలయం పోలీసు అధికారులతో నిర్వహించిన నెల వారి నేర సమీక్షా సమావేశంలో జిల్లాలో నేరాల నియంత్రించడానికి తీసుకుంటున్న చర్యలు, పెండింగులో ఉన్న కేసుల వివరాలు, కేసుల పరిష్కారానికి అధికారులు చూపిస్తున్న చొరవ, నేరాలకు పాల్పడిన నేరస్తులకు కోర్టులో శిక్షలు పడే విధంగా తీసుకుంటున్న ముందస్తు చర్యలను జిల్లా ఎస్పీ గారు అదికారులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ గారు మాట్లాడుతూ.. ప్రజా అవసరాలకు అనుగుణంగా పోలీసు శాఖ పారదర్శకంగా సేవలందిస్తూ ప్రజా మన్ననలు పొందేలా ముందుకు సాగాలన్నారు. పెరిగిపోతున్న వ్యవస్థీకృత నేరాలపై ప్రత్యేక దృష్టి సారించి వాటి నియంత్రణ కోసం అన్ని రకాల చర్యలు తీసుకుంటూ శాంతి భద్రతల పరిరక్షణలో రాజీ లేకుండా పని చేయాలన్నారు. ముఖ్యంగా నిఘా వ్యవస్థకు ప్రధాన సంపత్తిగా మారిన సిసిటీవీల వల్ల భద్రతా ప్రమాణాలు పెరుగుతున్న క్రమంలో నేను సైతం, కమ్యూనిటీ పోలీసింగ్ లో సిసి కెమెరాల ఏర్పాటును మరింత ప్రోత్సహించే విధంగా అధికారులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని సూచించారు. నేరం చేసే వాడికి శిక్ష పడాలి, నేరం చేయని వారికి రక్షణగా ఉంటూ,సమర్ధ సేవలు ప్రజలకు అందాలన్న సంకల్పంతో పోలీస్ శాఖ లక్ష్యంగా పనిచేయాలని అన్నారు. అదే విధంగా మహిళల భద్రతకు మరింత భరోసా కల్పిస్తూ వారి రక్షణ ప్రధాన ధ్యేయంగా నాణ్యమైన, సత్వర సేవలు అందించాన్నారు. అండర్ ఇన్వెస్టిగేషన్ లో పోక్సో, గ్రేవ్, నాన్ గ్రేవ్, %ూజ/ూ% కేసుల్లో విచారణ వేగవంతంగా పూర్తి చేసి కోర్ట్ లో ఛార్జ్ సీట్ దాఖలు చేయాలని ఆదేశించారు. రోడ్డు ప్రమాదాల నివారణ కోసం అవసరమైన అన్ని రకాల రోడ్డు భద్రత ప్రమాణాలు పాటించడం, అన్ని ప్రాంతాలలో ట్రాఫిక్ సమస్యలను అధిగమించేందుకు సంబంధిత శాఖలు, ప్రజలను సమన్వయం చేస్తూ వాటిని అధిగమించేలా ముందుకు సాగాలన్నారు.జిల్లాలో దొంగతనాలు నివారణకు రాత్రి,పగలు పెట్రోలింగ్ నిర్వహించే సమయంలో అప్రమత్తంగా ఉండాలని అన్నారు.రౌడీ షీట్స్, సస్పెక్ట్స్, పాత నేరస్థుల పై నిఘా ఏర్పాటు చేయాలని తెలిపారు. సైబర్ నేరాల ఆన్ లైన్ బెట్టింగ్, లోన్ యాప్ ల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు.జిల్లాలో అసాంఘిక కార్యక్రమాలు అక్రమ గంజాయి,జూదం,పీడీఎస్ బియ్యం,అక్రమ ఇసుక రవాణా వంటి వాటిపై ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. అనంతరం తెలంగాణ యాంటి నార్కోటిక్ బ్యూరో డీఎస్పీ లు నర్సింగరావు, శివ నాయుడు గార్లచే ఎన్.డి.పి.ఎస్ యాక్ట్ కేసులలో చట్ట ప్రకారం నిందితులను సెర్చ్ చేసే విధానం, స్వాధీన పరుచుకున్న గంజాయిని సీజ్ చేయు సమయంలో సంబంధిత అధికారులు,పంచుల సమక్షంలో చేయవలసిన విధానం, తీసుకోవాల్సిన జాగ్రత్తలు, దర్యాప్తు అనంతరం చట్ట ప్రకారం నిందితులకు కోర్టులో శిక్ష ఎలా పడాలఅనే తదితర అంశాల పట్ల అవగాహన కల్పించారు.ఈ సమావేశంలో ఏఎస్పీ మౌనిక ఐపీఎస్ ,అడిషనల్ ఎస్పీ రమేష్, నల్లగొండ డిఎస్పి, శివ రాం రెడ్డి, మిర్యాలగూడ డీఎస్పీ రాజశేఖర రాజు, డిసిఆర్బి, డిఎస్పీ రవి, సీఐలు, యస్.ఐ లు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో కుండపోత వర్షాల నేపథ్యంలో ఆర్ అండ్ బి అధికారులకు అత్యవసర ఆదేశాలు జారీ చేయడం జరిగింది.




ప్రతి ఆర్ అండ్ బి అధికారి ఫీల్డ్ లో ఉండాలి సెలవులు రద్దు!
నిర్మాణంలో ఉన్న కల్వర్టులు, బ్రిడ్జిలు, రోడ్లను తరచూ తనిఖీ చేయాలి మంత్రి కోమటిరెడ్డి
పొంగిపొర్లే వాగుల పై ఉన్న బ్రిడ్జిలను క్షుణ్ణంగా పరిశీలించాలి
కోతకు గురైన రోడ్లను యుద్ధ ప్రాతిపదికన పునరుద్ధరించాలి
విద్యుత్, రెవెన్యూ, ఇరిగేషన్, పోలీస్, పంచాయతీరాజ్ శాఖలతో సమన్వయం చేసుకోవాలి
భారీ వరద ప్రవాహానికి లోనయ్యే ప్రాంతాల్లో ప్రజలను ముందుగానే అప్రమత్తం చేయాలి
అత్యవసరం అయితే తప్ప ప్రజలు రోడ్లపైకి రావద్దని విజ్ఞప్తి
ప్రజా రవాణాకు ఎక్కడా ఆటంకం కలగకుండా చర్యలు..

# అపరిచితుడిలా వ్యవహరిస్తున్న రేవంత్

### ఒక్కోసారి రెమో..మరోసారి రామ్‌లా కనిపిస్తాడు

### కేసీఆర్ ఇచ్చిన ఉద్యోగాలకు కాగితాలు ఇచ్చి గొప్పలు

### గురుకులాల్లో విద్యార్థులకు విషం పెడుతున్నారు

### 14 ఏళ్ల పోరాటం చేసి కెసిఆర్ తెలంగాణ సాధించారు

### స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్‌కుబుద్ధి చెప్పాల్సిందే

### లింగంపేట ఆత్మగర్జన సభలో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



కామారెడ్డి

సీఎం రేవంత్‌లో అపరిచితుడు ఉన్నాడు.. ఒక్కోసారి రెమో, రామ్‌లా కనిపిస్తాడని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చెప్పుకొచ్చారు. ప్రజలకు నిజమైన ముఖాన్ని చూపకుండా నటిస్తున్నాడని మండిపడ్డారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్‌ను ఓడించాలంటూ ప్రజలకు పిలుపునిచ్చారు. మీ రాజ్యాంగంలో పొందుపరిచిన ఆర్టికల్ 3 ప్రకారమే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని కేటీఆర్ అన్నారు. బోధించు, సమీకరించు, పోరాడు, అన్న బాబాసాహెబ్ బాటలోనే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు- కోసం కేసీఆర్ ఉద్యమించారని పేర్కొన్నారు. లక్షలాది మందిని సమీకరించి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు- అవసరాన్ని వాళ్లకు బోధించి, ఎత్తిన జెండా దించకుండా 14 ఏళ్ల పాటు- కేసీఆర్ కొట్లాడితే తెలంగాణ వచ్చిందని కేటీఆర్ తెలిపారు. ఆ మహనీయున్ని గౌరవించుకోవడానికి తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ప్రపంచం లో ఎక్కడా లేనివిధంగా 125 అడుగుల విగ్రహాన్ని హైదరాబాద్ నడిబొడ్డున ప్రతిష్టించుకున్నామని జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో సమున్నతంగా గౌరవించుకున్నామని తెలిపారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పేరును సెక్రటేరియట్ కు పెట్టిన ఒకే ఒక ముఖ్యమంత్రి భారతదేశంలో కేసీఆర్ ఒక్కరే అని కొనియాడారు. అంబేద్కర్‌ను అంత గొప్పగా గౌరవించుకున్న ముఖ్యమంత్రి దేశంలో ఇంకెవరూ లేరని అన్నారు. దళితుల జీవితాల్లో అద్భుతమైన మార్పు తీసుకురావాలన్న లక్ష్యంతో లక్షలాది దళితులకు మేలు చేయాలన్న సంకల్పంతో దళిత బంధు పథకాన్ని కేసీఆర్ తీసుకొచ్చారని కేటీఆర్ తెలిపారు. దళిత బంధు పేరుమీద కేసీఆర్ రూ.10 లక్షల మాత్రమే ఇస్తున్నారని.. తాము అధికారంలోకి వస్తే రూ.12 లక్షలు ఇస్తామని చేవెళ్లలో ఏఐసీసీ ప్రెసిడెంట్ మల్లికార్జున ఖర్గే సమక్షంలో ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ ను రేవంత్ రెడ్డి, భట్టి విక్రమార్కలు ప్రకటించారని గుర్తుచేశారు. అన్ని ప్రభుత్వ పనుల్లో 26శాతం ఎస్సీ, ఎస్టీలకు ఇస్తామన్నారని.. దళిత, గిరిజనులు ఇండ్లు నిర్మించుకుంటే ఆరు లక్షలు ఇస్తామని ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ లో చెప్పారు. కానీ అధికారంలోకి వచ్చాక ఆరు పైసలు కూడా ఇవ్వని సిగ్గులేని ప్రభుత్వం రేవంత్ రెడ్డిది అని విమర్శించారు. ఈ శతాబ్దపు అతిపెద్ద మోసం తెలంగాణ కాంగ్రెస్ మేనిఫెస్టో అని కేటీ-ఆర్ విమర్శించారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం చేతిలో అన్ని వర్గాల ప్రజలు దారుణంగా మోసపోయారని అన్నారు. రెండుసార్లు రైతుబంధును ఎగ్గొట్టిన రేవంత్ రెడ్డి, స్థానిక సంస్థల ఎన్నికలు ఉన్నాయన్న కారణంగా మొన్న రైతుబంధు వేశాడని అన్నారు. అరకొరగా రైతుబంధు వేసి సంబరాలు చేసుకోమంటు-న్న దిక్కుమాలిన ప్రభుత్వం ఇది అని విమర్శించారు. కేసీఆర్ రైతులకు రూ.10,000 ఇస్తే తాము రూ.15000 ఇస్తామన్నారని.. ముసలి వాళ్లకు ఇస్తున్న 2 వేల పెన్షన్ ను రూ.4000 చేస్తామన్నారని గుర్తుచేశారు. కేసీఆర్ ఇంట్లో ఒకరికి మాత్రమే పెన్షన్ ఇస్తున్నాడు తాము అధికారంలోకి వస్తే ఇద్దరికీ ఇస్తామన్నారన్నారు. అత్తకు 4,000, కోడలు 20,000 ఇస్తామన్నారు. కాని అధికారంలో వచ్చాక ఈ హామీల్లో ఒక్కదాన్ని కూడా అమలుచేయడం లేదని విమర్శించారు. రెండు లక్షల రుణమాఫీ చేస్తామన్నారు.. 50 వేల కోట్ల రూపాయల రుణమాఫీ చేయాల్సి ఉంటే దాన్ని చివరకు రూ.12 వేల కోట్లకు కుదించి అది కూడా సగమే చేశారని అన్నారు. ఆడబిడ్డలకు తులం బంగారం, నెలకు 2,500 రూపాయలు ఇవ్వడం లేదు. వడ్లకు బోనస్ ఇస్తామని అన్ని బోగస్ మాటలు చెప్పారని మండిపడ్డారు. కేసీఆర్, కేటీఆర్ ఇద్దరి ఉద్యోగాలు ఊడగొడితే మొదటి సంవత్సరం రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామన్నారు. కానీ ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వలేదని విమర్శించారు.. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో పూర్తైన నియామకాలకు సిగ్గు లేకుండా ఆఫర్ లెటర్లు ఇస్తూ తామే ఇచ్చామని రేవంత్ రెడ్డి చెప్పుకుంటున్నాడు. మంది పిల్లల్ని నా పిల్లలని చెప్పుకుంటున్నారని మండిపడ్డారు. కేసీఆర్ అప్పులపాలు చేశారని కాంగ్రెస్ వాళ్లు అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని కేటీఆర్ అన్నారు. కరోనా లాంటి కష్టకాలంలో కూడా కేసీఆర్ గారు ఆపకుండా రైతుబంధు, కేసీఆర్ కిట్లు-, పెన్షన్లు, కళ్యాణ లక్ష్మి, గురుకులాల్లో సన్న బియ్యం పెట్టారని గుర్తుచేశారు. ప్రభుత్వాన్ని నడిపే దమ్ము ఉన్నవారికే ఆదాయాన్ని తెచ్చే సత్తా ఉంటు-ంది. సంపద పెంచి పేదలకు పంచే తెలివి ఉంటు-ందని అన్నారు. రాహుల్ గాంధీ ఖాతాలో మాత్రమే టకీ టకీమని డబ్బులు పడుతున్నాయని విమర్శించారు. ప్రజాస్వామ్యంలో ఓటే తూటా. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటి బీఆర్ఎస్ ను గెలిపించుకుంటేనే అహంకారంతో విర్రవీగుతున్న రేవంత్ రెడ్డి, ఆయన తొత్తులుగా వ్యవహరిస్తున్న అధికారులకు బుద్ధి వస్తుందని అన్నారు. గురుకులాల్లో పిల్లలకు విషం పెడుతున్నారని.. రేవంత్ ప్రభుత్వ నిర్లక్ష్యంతో ఇప్పటికే వంద మంది పిల్లలు బలి అయ్యారని కేటీ-ఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. వేములవాడకు వచ్చిన రేవంత్ రెడ్డి తిన్న భోజనం ఖరీదు ఒక ప్లేటు-కు లక్ష 35 వేల రూపాయలు. అందాల పోటీ-ల్లో ఒక్క ప్లేట్ భోజనానికి లక్ష రూపాయలు ఖర్చు చేసిన ప్రభుత్వానికి కనీసం వంద రూపాయలతో గురుకులాల పిల్లలకు మంచి భోజనం పెట్టాలన్న సోయి లేదని మండిపడ్డారు. కేసీఆర్ నాయకత్వంలో ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ నేతృత్వంలో తెలంగాణ గురుకులాలు ప్రపంచ స్థాయి ప్రమాణాలతో అద్భుతంగా పనిచేశాయని తెలిపారు. కాంగ్రెస్ పాలనలో తెర్లు అయిన తెలంగాణలో మళ్లీ బాగు చేసుకోవాలంటే కేసీఆర్ మళ్ళీ ముఖ్యమంత్రి కావాల్సిందే అని వ్యాఖ్యానించారు.



ఓటే తూటా.. కాంగ్రెస్ బట్టలు విప్పాలి అన్నారు. ఇక, రైతులకు ఇవ్వాల్సిన రైతు బంధు నిధులు ఇంకా అందలేదు.. కానీ, మూటలు డిల్లీకి వెళ్తున్నాయి.. రాహుల్ గాంధీ ఖాతాలో డబ్బులు పడుతున్నాయ్ అంటూ కేటీఆర్ ఆరోపించారు. కామారెడ్డి జిల్లా లింగంపేటలో బీఆర్ఎస్ పార్టీ ఘనంగా నిర్వహించిన ఆత్మగర్జన సభలో కేటీఆర్ తో పాటు మాజీ మంత్రి ప్రశాంత్ రెడ్డి, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సభలో కేటీఆర్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డిపై తీవ్ర విమర్శలు గుప్పించారు. కేసీఆర్ ఇచ్చిన ఉద్యోగాలకు ఇప్పుడు కాగితాలు ఇచ్చి నేనే ఉద్యోగాలు ఇచ్చినట్లు- రేవంత్ రెడ్డి చెబుతున్నారని కేటీఆర్ అన్నారు. ఇది ప్రజలను మోసగించడమేనన్నారు. ప్రభుత్వాన్ని నడిపించే వాడు నిజంగా బాధ్యత గల నాయకుడు అయితే సంపద, ఆదాయం పుడుతుందన్నారు. అలాగే, గురుకులాల్లో విద్యార్థులకు విషం పెడుతున్నారు.. ఇప్పటి వరకు 100 మంది విద్యార్థులు చనిపోయారు అని రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై కేటీఆర్ తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేశారు. బాబాసాహెబ్ అంబేద్కర్



# భవిష్యత్తును దృష్టిలో ఉంచుకోని మొక్కలు నాటాలి

## అభివృద్ధికి ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరికలు..

గౌరవ నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారు




**అక్షరకలం ప్రతినిధి**

కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని గౌరవ నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారు అన్నారు... శుక్రవారం నాడు చిట్యాల మున్సిపాలిటి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు కొనేటి యల్లయ్య గారు తన అనుచరులతో కలిసి బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి., గౌరవ నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరాగ వారికి కండువాలు కప్పి సాధారణంగా పార్టీలోకి ఆహ్వానించారు..

## గణేష్ డ్రగ్ హౌస్ ( ఫార్మసీ) క్లినిక్ ను ప్రారంభించి శుభాకాంక్షలు







**హైదరాబాద్ :-**

హయత్ నగర్ కుంట్లూరు రోడ్డు సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ గణేష్ డ్రగ్ హౌస్ ( ఫార్మసీ) క్లినిక్ ను ప్రారంభించి శుభాకాంక్షలు తెలియజేసిన.,గౌరవ నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారు

## సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో సరుకుల పంపిణీ

**అక్షర కలం/ ఖమ్మం:**

ఖమ్మం నగరం చెందిన సిపిఎం పార్టీ కార్యకర్త నాగులు మీరా కి సిపిఎం పార్టీ 52 డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో నిత్యావసర సరుకులు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రం మాట్లాడుతూ నాగుల్ మీరా గతంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో జరిగే నా అనేక కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనేవాడు గత సంవత్సర కాలం నుండి అనారోగ్యంతో బాధపడుతూ ఇంటికే పరమేతమైనాడు ఈ విషయాన్ని 52 వ డివిజన్ పార్టీ స్థానిక ప్రముఖుడైన సుభాష్ సహకారంతో రెండు నెలలకు సరిపడా నిత్యవసర వస్తువులు ఇప్పించడం జరిగింది సిపిఎం పార్టీ ప్రజా పోరాటాలతో పాటు సేవా కార్యక్రమాల్లో కూడా ముందు ఉంటుందని అన్నారుఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎస్ నవీన్ రెడ్డి సిపిఎం టూ టౌన్ కార్యదర్శి బోడ పట్ల సుదర్శన్ దాత సుభాష్ సిపిఎం నాయకులు ఎస్కే చిన్న హుస్సేన్ ఏఎం రెడ్డి సిహెచ్ భద్రం ఎస్ కే పెద్ద హుస్సేన్ ఎస్కే షఫీ ఎస్ కే బుడెన్ తదితరులు పాల్గొన్నారు



## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నల్లగొండ టౌన్ జులై 25 ( అక్షర కలం )**

భావితరాల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి పిలుపునిచ్చారు.వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఆమె నల్గొండ జిల్లా కేంద్రం లోని మహిళ డిగ్రీ కళాశాలలో మొక్కలు నాటారు.విచక్షణా రహితంగా చెట్లను నరికి వేయడం, అడవుల నిర్మూలన, తదితర కారణాలవల్ల కాలుష్యం పెరిగిపోయి మానవ మనుగడకు ముప్పు ఏర్పడుతుందని ,ఇది భావి తరాలకు దుష్పరిణామాలనిస్తాయని అన్నారు. అందువల్ల భావి పౌరులైన విద్యార్థులు స్థలాలు ఉన్న ప్రతి చోట మొక్కలు నాటడమే కాకుండా, వాటికి క్రమం తప్పకుండా నీళ్లు పోస్తూ కాపాడాలన్నారు. మహిళలు బాగా చదువుకోవాలని ,పరిస్థితులకు తగ్గట్టుగా స్పందించాలని,మహిళ దృఢంగా ఉన్నప్పుడే ఇది సాధ్యమవుతుందని, ఏదైనా సమస్య వచ్చినప్పుడు ఎలా స్పందించాలో ఆలోచించాలని, ఇందుకు చదువు ఒకటే మార్గం అని అన్నారు. నల్గొండ మహిళా డిగ్రీ కళాశాలను అన్ని రకాలుగా అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని,గత మార్చిలో డిజిటల్ తరగతులను ప్రారంభించడం జరిగిందని,బయోటెక్నాలజీ వంటి కొత్త కోర్సులను ప్రవేశపెట్టడం జరుగుతున్నదని తెలిపారు.కనగల్ తిప్పర్తి లలో జూనియర్ కళాశాలలను ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. జూనియర్ కళాశాల స్థాయిలో మధ్యలో కళాశాల మాని వేసే వారినే కాకుండా ఇతరులు కూడా నేరుగా రామగిరి డిగ్రీ కళాశాలలో చేరవచ్చని వెల్లడించారు . కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాసరావు, మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్ , తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.




## ఓబీసీ మహాసభను విజయవంతం చేయాలి

### బిసి యువజన సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కట్టెకోలు దీపెందర్



**నల్లగొండ టౌన్ జులై 25 ( అక్షర కలం )**

బీసీలకు విద్యా ఉద్యోగ రాజకీయ రంగాలలో మేమెంతో మాకాంతా వాటా దక్కాలని, దేశవ్యాప్తంగా తక్షణమే బిసి కులగణన నిర్వహించి జనాభా దామాషా ప్రకారం అన్ని రంగాల్లో బీసీల రిజర్వేషన్లు పెంచాలని డిమాండ్ చేస్తూ జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో ఆగస్టు 7వ తేదీన గోవా రాష్టంలోని శ్యాం ప్రసాద్ ముఖర్జీ ఇండోర్ స్టేడియంలో నిర్వహించ తలపెట్టిన అఖిల భారత 10వ జాతీయ ఓబిసి మహాసభను విజయవంతం చేయాలని బిసి యువజన సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కట్టెకోలు దీపెందర్ పిలుపునిచ్చారు. శుక్రవారం నల్గొండ జిల్లా కేంద్రంలోని క్లాక్ టవర్ సెంటర్లో బీసీ యువజన సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో వాల్ పోస్టర్ ను ఆవిష్కరించి మాట్లాడారు. బీసీ రిజర్వేషన్లు పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర గవర్నర్ విష్ణుదేవ్ వర్మ గారికి పంపించిన ఆర్డినెన్స్ ను గవర్నర్ బీసీలపై సానుకూల దృక్పథం తో నిర్ణయం తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అంతేకాకుండా కేంద్రప్రభుత్వం బీసీ ఆర్డినెన్స్ బిల్లు ఆమోదం పొందిన తక్షణమే పార్లమెంట్లో ప్రవేశపెట్టి 9 వ షెడ్యూల్ లో చేర్చాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బీసీ యువజన సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎలిజాల వెంకటేశ్వర్లు, నియోజకవర్గ అధ్యక్షుడు బోళ్ల నాగరాజు, ఉపాధ్యక్షుడు వనం వెంకటేశ్వర్లు, పట్టణ అధ్యక్షుడు విశ్వనాధుల శివకుమార్, బీసీ యువజన సంఘం నాయకులు జిల్లేపల్లి సాయి, చింతకాయల మురళి, వినయ్, చైతన్య, బి.రాజు, అనిల్ కుమార్, కె. సునీల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ సెంటర్ల బలోపేతానికి కేంద్రం ఏం చర్యలు చేపడుతోంది..?


**కనీసం 80 శాతం మరియు 20శాతం లోపు పని దినాలు నిర్వర్తించిన కేంద్రాలు ఎన్ని ఉన్నాయి..?**

**అప్ గ్రేడ్ పనుల పురోగతి, నిధుల వివరాలు తెలపండి**

**లోక్ సభలో కోరిన ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి**

**అక్షర కలం/ ఖమ్మం:**

అంగన్ వాడీ సెంటర్ల బలోపేతానికి కేంద్ర ప్రభుత్వం ఏం చర్యలు చేపడుతోందని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి లోక్ సభలో కోరారు. పార్లమెంట్ వర్షాకాల సమావేశాల సందర్భంగా.. శుక్రవారం ఈ అంశాన్ని ప్రస్తావిస్తూ.. కనీసం 80 శాతం ఆ తర్వాత 20 శాతం లోపు పనిదినాలు నిర్వర్తించిన కేంద్రాలు, అలాగే.. అప్ గ్రేడ్ పురోగతి, నిధుల వివరాలు తెలపాల్సిందిగా కోరారు. దీనికి కేంద్ర మహిళా, శిశు సంక్షేమాభివృద్ధి శాఖ సహాయ మంత్రి సావిత్రి ఠాకూర్ లిఖితపూర్వక సమాధానమిచ్చారు.పోషణ్ ట్రాకర్ డేటా ప్రకారం..2024 నుంచి ఈ ఏడాది జూన్ నాటికి కనీసం 80 శాతం పని దినాలు నిర్వర్తించిన సెంటర్లు దేశవ్యాప్తంగా.. 11,88,217 ఉండగా ఇందులో తెలంగాణవి 32,551 ఉన్నాయని, 20 శాతం లోపు తెరిచిన సెంటర్లు దేశవ్యాప్తంగా 29,830 ఉండగా.. తెలంగాణవి 386 కలవని కేంద్ర సహాయ మంత్రి తెలిపారు. మొత్తం 12,71,520 సెంటర్లకు తాగునీటి సౌకర్యం కలదని, మరుగు దొడ్డి సౌకర్యం ఉన్న కేంద్రాలు 10,60,429, వంట షెడ్డు కలిగినవి 9,32,777 సెంటర్లు ఉన్నాయని పేర్కొన్నారు. ఇక అప్ గ్రేడ్ కు సంబంధించి..2లక్షల సెంటర్లు ఎంపికయ్యాయని, ఇందులో తెలంగాణకు సంబంధించి 5,008 ఉన్నాయని, కేంద్రం రూ.30 కోట్లు కేటాయించగా... రూ. 2.7 కోట్లు మంజూరు చేసినట్లు ఈ సందర్భంగా కేంద్ర సహాయ మంత్రి వివరించారు.



## ఎంపీ వద్దిరాజు అపోలో ఆస్పత్రిలో కురసాలకు పరామర్శ



**అక్షర కలం/ ఖమ్మం:**

ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి కురసాల కన్నబాబు తండ్రి సత్యనారాయణ అనారోగ్యానికి గురై హైదరాబాద్ అపోలో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు.విషయం తెలియగానే రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తన సన్నిహితులు మరికల్ పోత సుధీర్ కుమార్, జెన్నాయికోడే జగన్మోహన్ లతో కలిసి శుక్రవారం సాయంత్రం అపోలో ఆస్పత్రికి వెళ్లి సత్యనారాయణను పరామర్శించి, త్వరితగతిన కోలుకోవాలని ఆకాంక్షించారు. ఆయన ఆరోగ్య పరిస్థితి గురించి కుమారుడు కన్నబాబును అడిగి తెలుసుకున్నారు,మరింత మెరుగైన వైద్య సాయం అందించాల్సిందిగా ఎంపీ రవిచంద్ర డాక్టర్లను కోరారు.ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా,కాపు ప్రముఖులు బీజేపి సీనియర్ నాయకులు మారిశెట్టి రాఘవయ్య తదితరులు ఉన్నారు.

## పట్టుదలతో చదువు పై దృష్టి పెడితే ఏదైనా సాధించవచ్చు.. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి


**మన జీవితం ఎలా వుండాలనేది మనపైనే ఆధారపడి ఉంటుంది.**

**ఇంటర్ తో పాటు పోటీ పరీక్షలపై విద్యార్థులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి**

**నేలకొండపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**

**అక్షర కలం: ఖమ్మం/నేలకొండపల్లి,**

మన జీవితం ఎలా ఉండాలనేది మన పైనే ఆధారపడి ఉంటుందని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.నేలకొండపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలను జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి శుక్రవారం తనిఖీ చేశారు. కళాశాల పరిసరాలను తిరిగి ప్రహరీగోడ నిర్మాణంతో పాటు విద్యార్థులకు కల్పించవలసిన సౌక్యరాలకు ప్రతిపాదనలు అందించాలని కలెక్టర్, అధికారులను ఆదేశించారు. అనంతరం తరగతి గదిలో జరుగుతున్న విద్యా బోధనను కలెక్టర్ పరిశీలించారు. విద్యార్థులతో ముచ్చటిస్తూ తాను ప్రభుత్వ విద్యనే అభ్యసించి అనుకున్న లక్ష్యాన్ని సాధించానని కలెక్టర్ హితబోధ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఇంటర్ బోర్డు పరీక్షలతో పాటు విద్యార్థులు జేఈఈ, నీట్ వంటి ప్రవేశ పోటీ పరీక్షలకు కూడా సమాంతరంగా సన్నద్ధం కావాలని తెలిపారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుతున్నాం, మనం పోటీ పరీక్షలో రాణిస్తామో లేదో అనే అనుమానాలను విద్యార్థులు పూర్తి స్థాయిలో మైండ్ నుంచి తీసివేయాలని కలెక్టర్ తెలిపారు.ప్రభుత్వ జూనియర్ కళాశాలలో లెక్చరర్ చెప్పిన పాఠాలను శ్రద్ధగా వింటూ సిలబస్ రెగ్యులర్ గా చదువుకుంటే మంచి ఫలితాలు సాధించవచ్చని, పోటీ పరీక్షల్లో రాణించడం వల్ల మంచి కళాశాలలో సీటు లభిస్తుందని, ఉజ్వల భవిష్యత్తుకు ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు.పోటీ పరీక్షలు రాయడం వల్ల తనకు బిట్స్ బిలానీ వంటి గొప్ప విద్యా సంస్థల్లో సీటు లభించిందని, అక్కడ చదివిన తర్వాత తన కెరీర్ చాలా అభివృద్ధి చెందిందని అన్నారు. విద్యార్థులకు అవసరమైన పుస్తకాలను వారం రోజులలో అందుబాటులో పెడతామని తెలిపారు.విద్యార్థులు తమ సమయం రీల్స్ చూస్తూ వృథా చేయకుండా, కాన్సెప్ట్ లను నేర్చుకోవడంలో శ్రద్ధ పెట్టాలని, ఇంటర్నెట్ నుండి కూడా మనం విద్య నేర్చుకోవచ్చని అన్నారు. పట్టుదలతో విద్యార్థులు సమయాన్ని సానుకూలంగా వినియోగిస్తే గొప్ప విజయాలు సాధించగలుగుతారని, విద్యార్థులకు అవసరమైన సంపూర్ణ సహాయ, సహకారాలు ప్రభుత్వం తరపు నుండి అందిస్తామని అన్నారు.ఒత్తిడిని తట్టుకున్న తరువాతే వజ్రం తయారు అవుతుందని, అదే విధంగా మనకు కష్టం వచ్చినప్పుడు కుంగిపోకుండా ధైర్యంగా నిలబడితే విజయం సాధ్యం అవుతుందని అన్నారు. జూనియర్ కళాశాల తరగతులను మిస్ కావద్దని కలెక్టర్ సూచించారు. మన జీవితంలో జరిగే ప్రతి విషయానికి మనదే బాధ్యత అవుతుందని అన్నారు. ఉపాధ్యాయుల బోధన, సూచనలు అనుసరించి బాగా చదువుకుంటే గొప్ప భవిష్యత్తు సొంతం అవుతుందని అన్నారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట నేలకొండపల్లి మండల తహసీల్దారు వెంకటేశ్వర్లు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



అక్షరకలం
APTELRNI No. 2009/27246

# రాజ్యాధికార సాధన - ఆవిర్భావ సదస్సును విజయవంతం చేద్దాం.....





నల్గొండ అక్షరకలం ప్రతినిధి

తెలంగాణ బీసీ ,ఎస్సీ ,ఎస్టీ రైట్స్ తోనే తెలంగాణ అణగారిన వర్గాలకు అధికారాన్ని అధిస్తామని రాష్ట్ర నాయకులు బరిగల దుర్గప్రసాద్ మహారాజ్ గారు అన్నారు. నల్గొండ జిల్లా ప్రెస్ క్లబ్ లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ బీసీ ,ఎస్సీ ,ఎస్టీ రైట్స్ రాజ్యాధికార సాధన ఆవిర్భావ సదస్సును 27 ఆదివారం నాడు భవన్ లో నిర్వహించినట్లు తెలియజే శారు.... బీసీ ,ఎస్సీ ,ఎస్టీ ల రాజ్యాధికార సాధన ఆవిర్భావ సదస్సు కు ముఖ్యఅతిథిగా విశారదన్ మహారాజ్ గారు ముఖ్య వక్తగా టీ చిరంజీవులు రిటైర్డ్ గారు హాజరవుతున్నట్లుగా పేర్కొన్నారు. ఆదిలాబాద్ కేంద్రంగా ఏప్రిల్ 14న మాభూమి రథయాత్ర పేరుతో తెలంగాణలో భూమి, రాజ్యం ,సంపదపై జరుగుతున్న దోపిడిని జమీందారీ వ్యవస్థని, భూస్వామ్య వ్యవస్థని 10% శాతం లేని అగ్రకులాల పరిపాలన అవినీతిని మా భూమి" రథయాత్ర ద్వారా విశారదన్ మహరాజ్ గారు బయట పెట్టనున్నారు ..అని అన్నారు. 75 ఏళ్ల స్వాతంత్రంలో బీసీ, ఎస్సీ ,ఎస్టీలు 90% ఉండగా మూడున్నర కోట్ల మంది అన్నగారిన వర్గాలకు రాజ్యాధికారం అందన%శీ%త దూరంగా ఉందన్నారు. అందుకే తెలంగాణ బీసీ ,ఎస్సీ ,ఎస్టీ రైట్ %డ% రాజ్యాధికార సాధన జేఏసీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా రాజ్యాధికార చైతన్యాన్ని తీసుకురానున్నట్టుగా పేర్కొన్నారు. ఈనెల 27న నల్లగొండ జిల్లా కేంద్రంలో జరిగే ఈ సదస్సుకు పెద్ద ఎత్తున బీసీ ,ఎస్సీ ,ఎస్టీలు అగ్రకుల ప్రజాస్వామ్యవాదులు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో %జీూజ% రాష్ట్ర నాయకులు బోగోజు మహేశ్వర చారి ,కళ్యాణ్ గౌడ్ , రాచమల్ల కృష్ణ యాదవ్, తలారి రాంబాబు, శంకర్, వినోద్,,లింగాయన్ ,జగన్,రవి, వంశి,సైదులు, సైదన్ గర్లు తదితరులు పాల్గొన్నారు...

# భారీ వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## వాగులు, వంకలు దాటే ప్రయత్నం చేయవద్దు

## అత్యవసర సమయాల్లో డయల్ 100

## ..పోలీస్ కమిషనర్ సునీల్ దత్

అక్షర కలం/ ఖమ్మం:

జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశముందని వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలోప్రజలు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని,వాగులు, వంకలు దాటే ప్రయత్నం చేయవద్దనిపోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. ప్రధానంగా వాగులు వంకలన్నీ ఉధృతంగా ప్రవహిస్తుండటంతో రోడ్లు జలమయమయ్యే ప్రాంతాలలో ప్రజలు రోడ్డు దాటే ప్రయత్నం చేయవద్దనిసూచించారు. వర్షాలతో పాటుగా పిడుగులు పడే అవకాశం ఉన్నందున ఉరుములతో కూడిన వర్షం కురిసేపుడు వ్యవసాయ పనుల్లోని రైతులు, పొలాల్లో పనిచేసే కూలీలు, పుశువులు, గొర్రె కాపరులు చెట్ల క్రింద ఉండకుండా...తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. శిథిలమైన ఇళ్లు, విధ్యుత్ స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్ ప్రదేశాల్లోకి వెళ్లరాదన్నారు. పిల్లలు ఇంట్లో నుంచి బయటకు వెళ్లకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు పాటించాలన్నారు. ముఖ్యంగా చేపాల వేటాకు వెళ్లవద్దని, పశువుల కాపర్లు చెరువులు, వాగులు దాటవద్దని పెర్కొన్నారు. యువకులు సెల్ఫీల కోసం నీటి ప్రవాహం వద్దకు వెళ్లవద్దని సూచించారు. అత్యవసర సమయాల్లో డయల్ 100కు, స్థానిక పోలీసులకు, పోలీస్ కంట్రోల్ సెల్ నెంబర్ 8712659111, టోల్ ఫ్రీ నెంబర్ 1077, సెల్ నెంబరు 9063211298 సమాచారం ఆందిచాలని సూచించారు. ఇప్పటికే చెరువులు, వాగుల వద్ద పెట్రోలింగ్ పెంచి ప్రమాద హెచ్చరికలను తెలియజేసేలా పోలీసు సిబ్బందిని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. చెరువులు, కుంటల వద్ద నీటి ఉధృతిని దృష్టిలో ఉంచుకొని వంతెనలు, చప్టలపై బారికేడ్లు ఏర్పాటు చేసి ప్రమాదాల భారీన పడకుండా వాహనాల రాకపోకలను నిషేధించాలని పోలీస్ అధికారులకు సూచించామని



తెలిపారు.ఎగువ ప్రాంతంలో అధిక వర్షాల మూలంగా వరద ఉధృతి మరింత పెరిగే అవకాశం ఉందని, ఈ దష్ట్యా అధికారులను అప్రమత్తం చేశామని తెలిపారు. ప్రజలు కూడా అపప్రమత్తంగా ఉండాలని, తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.రోడ్డు రవాణా, విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడి ప్రజలు ఇబ్బందులు పడకుండా విద్యుత్, రెవెన్యూ, ఆర్ అండ్ బీ శాఖ అధికారులతో సమన్వయం చేసుకోవాలని పోలీస్ అధికారులకు సూచించామని అన్నారు.

# నందికొండ లో వంద రోజుల కార్యచరణలో భాగంగా దోమల నివారణపై అవగాహన కార్యక్రమం...

నల్గొండ అక్షరకలం ప్రతినిధి

అనేక రకాల వ్యాధులకు కారణమైన దోమల నియంత్రణ, నివారణలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని , మున్సిపాలిటీలో దోమల నివారణ పై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్టు నందికొండ మున్సిపల్ కమిషనర్ గురులింగం తెలిపారు. నాగార్జునసాగర్ నందికొండ మున్సిపాలిటీలో శు క్రవారం నాడు మున్సిపల్ కమిషనర్ గురు లింగం ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న వంద రోజుల కార్యచరణ లో భాగంగా మున్సిపల్ అధికారులు పర్యావరణ ఇంజనీర్ బాలాజీ ఆధ్వర్యంలో గడపగడపకు తిరిగి దోమలపై అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు ఇంటి పరిసరాలలో దోమలు పెరగకుండా, కుట్టకుండా ఎక్కడా నీటి నిల్వ లేకుండా చేసుకోవాలని , పాత టైర్లు, పాత కూలర్లు, ప్లాస్టిక్ డబ్బాలు, టెంకాయ బొచ్చలలో నీరు నిల్వ లేకుండా చేసుకోవాలని సాయంత్రం ఆరు తర్వాత గృహాలలో కిటికీలు తలుపులు



మూసుకోవాలని మలేరియా, చికున్ గున్యా, డెంగీ వంటి వ్యాధులు ప్రధానంగా దోమల వల్లనే వ్యాపిస్తాయని, దోమలను నివారించడం ద్వారా ఈ వ్యాధుల బారిన పడకుండా ఉండవచ్చని ముఖ్యంగా నీటి తొట్టెలు కొబ్బరి చిప్పలు వాడిపడేసిన ప్లాస్టిక్ వస్తువులు నీళ్ల డ్రమ్ములు ఎప్పటికప్పుడు శుభ్రపరచుకోవాలని ప్రతి ఒక్కరూ




దోమతెరలు వాడాలని , పరిసరాలను ప్రతి శుక్రవారం డ్రైడే పాటించాలని డ్రైగా ఉంచుకోవడం వల్ల దోమలను అధిక శాతం నివారించవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డ్ ఆఫీసర్లు సంధ్య, రమేష్, వెంకట్ రెడ్డి, పారిశుద్ధ్య కార్మికులు లక్ష్మణ్, నాగ భాస్కర్ పాల్గొన్నారు.

# టీబీని నయం చేసే బాధ్యత మాది....



జిల్లా టీబీ నివారణ అధికారి డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి



నల్గొండ అక్షరకలం ప్రతినిధి

నాగార్జునసాగర్ జులై 25: టీబీ వ్యాధి సోకినట్లయితే నయం చేసే బాధ్యత మాది అని వైద్య ఆరోగ్యశాఖ జిల్లా టీబీ నివారణ అధికారి డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి అన్నారు. శుక్రవారం నాడు నాగార్జునసాగర్ లోని అర్బన్ ఫ్యామిలీ వెల్ఫేర్ సెంటర్ ను,బస్తీ దవఖానను ఆయన సందర్శించారు. బస్తీ దవఖాన పరిధిలో ట్రీట్మెంట్ పొందుతున్న వారి వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం దత్తత తీసుకున్న పేషెంట్లకు న్యూట్రిషన్ కిట్లను పంపిణీ చేశారు. టిబి ఒకరి నుండి మరొకరికి సోకకుండా ప్రజలకు అవగాహన కల్పించాలని సిబ్బందికి సూచించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ టిబి ముక్త్ భారత్ కార్యక్రమంలో భాగంగా సాగర్లో అర్బన్ సెంటర్, బస్తీ దవఖానాలను సందర్శించానని తెలిపారు. టీబీ సోకిన వారికి నయం చేసే బాధ్యతను వైద్య ఆరోగ్య శాఖ తీసుకుంటుందని అయితే తాము అందజేస్తే మందులను పూర్తి కోర్సును వాడాల్సి ఉంటుందన్నారు. డయాబెటిక్, హైపర్ టెన్షన్,గతంలో టీబీ మందులు వాడిన వారు, గతంలో కరోనా వచ్చినవారు,పొగ తాగే వారు, 60 సంవత్సరాలు నిండిన వారు,చిన్నారులకు రోగ నిరోధక శక్తి తక్కువగా ఉంటుందని వీరికి టిబి సోకే అవకాశం ఉందన్నారు. వీరికి టిబి సోకకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు వీరికి తెమడ పరీక్ష ద్వారా గాని ఎక్సరే ద్వారా గాని పరీక్షలు నిర్వహించి పాజిటివ్ ఉన్నట్లయితే వెంటనే చికిత్సను అందజేస్తామన్నారు. టీబీ ముక్త్ భారత్ కార్యక్రమంలో భాగంగా 13 ఆర్ బి ఎస్ కే వాహనాలు,మూడు 102 వాహనాలు అందుబాటులో ఉన్నాయన్నారు. టీబీ సోకిన వారికి పూర్తిగా ఉచిత పరీక్షలు,ఉచిత చికిత్స అందజేస్తున్నామన్నారు. దాంతోపాటు ఎన్జీవోల సహకారంతో పోషక విలువలు పెంచే విధంగా న్యూట్రిషన్ కిట్స్ ను కూడా అందజేస్తూ దానితోపాటు పోషణ యోజన కింద నెలకు వెయ్యి రూపాయల చొప్పున అందజేస్తున్నామన్నారు. టీ బీ అనేది కరోనా ఎలా సోకుతుందో అదే విధంగానే సోకుతుంది కాబట్టి టీబీ ఉన్నవారు జన సమూహం లోకి వెళ్ళినప్పుడు, ఇంటి సభ్యులతో ఉన్నప్పుడు తప్పనిసరిగా మాస్కులు ధరించాలని సూచించారు. టీబీ అనేది చికిత్స తీసుకుంటే పూర్తిగా నయం అయ్యే వ్యాధి అని భయాందోళనకు గురి కావలసిన అవసరం లేదన్నారు. ఈ అవకాశాన్ని అందరు వినియోగించుకొని టీబీ రహిత నల్గొండ జిల్లాగా తీర్చిదిద్దాడానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక అర్బన్ సెంటర్, బస్తీ దవఖాన సిబ్బంది గంగాబాయి, ఝాన్సీ, లింగయ్య, తిరుమల చారి, బాలరాజు తదితరులు ఉన్నారు.

# నార్కట్ పల్లి మండల స్థానిక సంస్థల ఎన్నికల కార్యశాల కార్యక్రమం









నల్గొండ అక్షరకలం ప్రతినిధి

ఈరోజు నార్కట్ పల్లి మండల స్థానిక సంస్థల ఎన్నికల కార్యశాల కార్యక్రమం మండల కేంద్రంలోని రేణుక ఎల్లమ్మ గార్డెన్స్ లో మండల పార్టీ అధ్యక్షుడు మేడబోయిన శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు స్థానిక సంస్థల ఎన్నికల మండల ప్రభారి శ్రీమతి కన్మంతరెడ్డి శ్రీదేవి రెడ్డి గారు హాజరయ్యారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా పని చేయాలని కార్యకర్తలకు సూచించారు కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రంగాలలో విఫలం చెందిందని అన్నారు బీ ఆర్ యస్ పార్టీ తెలంగాణలో అంతమైనదని ప్రజలు బీజేపీ వైపే చూస్తున్నారు కాబట్టి పార్టీ కార్యకర్తలు కష్టపడి పని చేయాలని అన్నారుఅనంతరం మండల పార్టీ అధ్యక్షుడు మేడబోయిన శ్రీనివాస్ మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో మండలంలో మెజార్టీ స్థానాలు భారతీయ జనతా పార్టీ గెలుచుకుంటుందన్నారు కేంద్ర ప్రభుత్వం రైతులకు ఏటా ఆరువేల రూపాయల పెట్టుబడి సహాయం అందిస్తుంది అన్నారు రేషన్ కార్డుల ద్వారా ఒక్కొక్కరికి ఐదు కేజీల ఉచిత బియ్యం కేంద్ర ప్రభుత్వం ఇస్తుందని అన్నారు గ్రామాలలో నిర్మించే సీసీ రోడ్లు, వీధి దీపాలు,వ్యక్తిగత మరుగు దోడ్లు కేంద్ర ప్రభుత్వ నిధులతో నిర్మించినవే అన్నారు మహిళలకు ఉజ్వల పథకం క్రింద ఉచిత గ్యాస్ కనెక్షన్ లు కేంద్రం ఇచ్చిందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ నడింపల్లి శ్రవణ్ కుమార్ మాజీ మండల పార్టీ అధ్యక్షులు కొరివి శంకర్ దళిత మోర్చా జిల్లా కార్యదర్శి ఏర్పుల చిన్నా,ఉపాధ్యక్షులు నోముల రాజు, మల్లేబోయిన రామలింగం ,బావండ్ల పల్లి ఉపెందర్, ప్రధాన కార్యదర్శులు బిళ్ళకంటి శ్రీకాంత్, ఎడమ పురుషోత్తం రెడ్డి, సీనియర్ సిటిజం ఔరవాని మాజీ సర్పంచ్ రూపని సత్యనారాయణ,కోషాదికారి తోటకూర శివకుమార్,బెక్కంటి గణేష్,నడింపల్లి పార్థసారథి, పాలకూర రమేష్, పానుగల్ల శివ,రావుల తిరుమలేష్,ఉండ్రాతి అంజి,కొప్పు శ్రీకాంత్,తదితరులు పాల్గొన్నారు.




Printed, Published and Owned by Pittala Ramakrishna, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana) Printed at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada,Nalgonda - 508 001. (Telangana) Published at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana)Editor: PITTALA RAMAKRISHNA, Cell: 9396218955